
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 28, జూన్ 2023    16 పేజీలు


## గోదావరి వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త: గోదావరి వరదలు వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నిశాఖల

2లో...





2 లో..

- విత్తనాలు చల్లే పద్ధతికి ప్రాధాన్యత
- నారుమళ్లు సిద్ధం చేస్తున్న రైతులు
- సాగు ప్రణాళిక ఖరారు
- రైతుబంధు సాయం కింద రూ. 317.28 కోట్లు విడుదల

# వ్యవసాయ పనులు ముమ్మరం

ఖమ్మం వ్యవసాయ విభాగం, ప్రభాతవార్త

తొలకరి పలకరించింది. మృగశిర కార్తె ప్రవేశించిన 10 రోజుల తరువాత తొలకరి పలకరించడంతో రైతులు ఏరువాక ప్రారంభించారు. వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. నార్లు పోసేందుకు నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. నార్లు చేతికి వచ్చే సరికి నెల రోజుల సమయం పట్టనున్నందున వాతావరణ పరిస్థితులను బట్టి నార్లు పోస్తున్నారు. గత రెండు రోజుల నుండి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్నుతున్నారు. ఈసారి తొలకరి వర్షాలు ఆలస్యం కావడంతో వ్యవసాయ భూముల్లో జీలుగు విత్తనాలు చల్లలేదు. అదును దాటడంతో నేరుగా నార్లు పోస్తూ వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టారు.

# హద్దు మీరుతున్న.. బాలాజీ ఆగడాలు

- అధికారులే అసలు సూత్రధారులా..?
- నిర్మాణం నిలిపివేయాలని చెప్పినా బేఖాతరు...
- గతంలో కలెక్టర్‌ను కలిస్తే విచారణకు ఆదేశం
- బిల్డింగ్‌తో పాటు పక్కనున్న స్థలం కూడా కబ్జా
- దర్జాగా బిల్డింగ్ కడుతున్నా పట్టించుకోని యంత్రాంగం
- వెలుగులోకి వస్తున్న సంజీవని బాధితులు
- విలేఖరుల ఎదుట నిజాలను బయటపెట్టనున్న బాధితులు
- బిల్డింగ్ పక్కనున్న నా స్థలం ఆక్రమించారు : బాధితురాలు సుజాత
- విచారణకు అడ్డుపడే శక్తి ఎవరు..?

కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త: జిల్లాలో పరిపాలన పగ్గాలు అన్ని పెద్ద బాస్ చేతిలోనే ఉంటాయి... జిల్లాలో ఎవరికి అన్యాయం జరిగినా అందులో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశిస్తారు... వెంటనే కిందిస్థాయి సిబ్బంది, అధికారులు సమగ్ర విచారణ జరిపి నివేదికను అందిస్తారు. వెంటనే బాధితులకు న్యాయం జరుగుతుంది. అలాంటిది 'సంజీవని' బిల్డింగ్ విషయంలో అధికారులు ఎందుకు కలెక్టర్ సార్ మాటను తిరస్కరించారు...

2 లో..





## విజబుల్ పోలీసింగ్ ద్వారా..

# నేరాల నియంత్రణ

- -అక్రమ రవాణా కట్టడికి సరిహద్దులలో ఆరు చెక్ పోస్ట్‌లు
- -రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని రక్షించేందుకు శిక్షణ కార్యక్రమాలు
- -ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి
- -ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి రివార్డులు
- -నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్‌తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ల ద్వారా కట్టడి



2లో...

చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్‌లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

-జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

9లో...



16లో...

## గిరిజన, గురుకుల పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసరాలు సరఫరా చేయాలి

-ఏపీవో, ఇంచార్జ్ డీడీ ఆర్‌సీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్

# నాసిరకం పనులు

- -నిర్మాణ దశలోనే కూలుతున్న కల్వర్టులు
- -నీరుగారుతున్న ఎమ్మెల్యే ఆశయం
- -కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- -పనుల నాణ్యతపై ప్రశ్నిస్తే సంబంధిత అధికారి నుండి బెదిరింపులు



కరకగూడెం,ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి పంచాయతీ అభివృద్ధి పనులలో భాగంగా ఎమ్మెల్యే నిధుల నుండి మురికి కాలువ నిర్మాణానికి రూ.50లక్షల నిధులను కేటాయించడం జరిగింది. అట్టి నిధులతో తలపెట్టిన నిర్మాణ పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయని, సాక్షాత్తు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆశయాలకు తూట్లు పొడుతూ సంబంధిత గుత్తేదారు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని పంచాయతీ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

16లో...

# విజబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా విధిగా హోటల్స్, లాడ్జీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. కూసుమంచి నుండి ఖమ్మం రూరల్ వరకు, శ్రీశ్రీ సర్కిల్ నుండి తల్లాడ వరకు, తిరుమలాయపాలెం రోడ్డు, తల్లాడ నుండి సత్తుపల్లి వరకు, ఇల్లందు రోడ్డు కామేపల్లి వరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రహదారుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఫాస్ట్ ఎయిడ్, సీపీఆర్ ద్వారా రక్షించేందుకు అదేవిధంగా అత్యవసర, మెడికల్ సర్వీసులకు సమాచారం ఇచ్చేందుకు రహదారుల వెంటా ఉన్న పెట్రోల్ బంక్‌లు, హోటల్స్, దుకాణాలు, డాబాల యజమానులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు ప్రథమిక చికత్స, సీపీఆర్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి పరిపాలన పరమైన ముందస్తు ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, క్షేత్రస్థాయిలో ఎంతమంది సిబ్బందిని విధుల్లో పెట్టాలి తదితర అంశాలపై పూర్తి స్పష్టత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టతతో ఉండాలన్నారు. ఎన్నికల సంబంధిత పాత నేరాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలో 163 కేంద్రాలలో జరగనున్న గ్రూప్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్ అమలలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమారన, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డిసీపీ కుమారస్వామి, ఏసీపీలు ప్రసన్న కుమార్, గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హద్దు మీరుతున్న 'బాలాజీ' ఆగడాలు...

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాబాస్ ఆదేశించినా ఎందుకు వారు అశ్రద్ధ చేశారు... అంటే కలెక్టర్ సార్ చెప్పడం వరకే... ఆయనేం క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలన చేయరు గా... మనం ఇచ్చే నివేదికపైనే ఆయన నిర్ణయం ఆధారపడి ఉంటుంది.. లే అనుకుంటున్నారో ఏమో కానీ.. కలెక్టర్ సదరు భవన నిర్మాణం గురించి పూర్తి విచారణ చేయాలని ఆదేశించినా అధికారులు మాత్రం తమకు చీమకుట్టినట్లు కూడా లేదనిపిస్తోంది... ఎందుకంటే కలెక్టర్ గారు ఆదేశిస్తే శిరసా వహించాల్సిన కిందిస్థాయి సిబ్బంది, అధికారులు నామ మాత్రంగా విచారణ జరిపి బాధితులకు మరింత అన్యాయం జరిగేలా... అక్రమార్కులకు మేలు జరిగేలా విచారణ నివేదిక అందించి ఉంటారే ఏమో కానీ... సదరు వ్యక్తి 'బాలాజీ' హద్దుమీరి ప్రవర్తిస్తున్నాడని, అధికారులు చెప్పినా సరే వినిపించుకోకుండా నిర్మాణ పనులు చేయిస్తున్నాడంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే నిర్మాణ పనులను నిలిపివేయకుండా బాలాజీకి వెన్నుదన్నుగా నిలిచే ఆ అదృశ్య శక్తి ఎవరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భారీగానే లావాదేవీలు జరిగి ఉంటాయని, ముడుపులు తీసుకొని అధికారులు ఈ నిర్మాణ పనులను దగ్గరుండి మరీ చేయిస్తున్నారంటూ చెప్పుకుంటున్నారు.

జిల్లా కలెక్టర్ గత ఏడాది మార్చి నెలలో నిర్మాణ పనులపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. అయినా సరే అధికారులు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. అందరూ కూలీనాలీ చేసుకొని జీవించే వారే. అయితే రూపాయి రూపాయి కూడబెట్టి దాచుకున్న డబ్బులు ఒకేసారి చిట్టీలు ఎత్తుకుందామని అనుకున్న వారికి కన్నీరే మిగిల్చి సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ ప్లేట్ పిరాయించారు. దీంతో లబోదిబో మన్న బాధితులు ఆ బిల్డింగ్ అయినా ఉందిలే... కోర్టులో కేసు పెట్టాము... ఆ బిల్డింగ్ అమ్మితే మేం కట్టిన డబ్బులన్నీ తిరిగి వచ్చేస్తాయిలే అనుకుంటున్న వారికి గట్టి షాక్ తగిలింది. ఇన్ని సంవత్సరాలుగా బిల్డింగ్ దిక్కు ఎవరూ చూడలేదు. కానీ ఇటీవల బాలాజీ అనే వ్యక్తి కోర్టులో తాను బిల్డింగ్ కొనుగోలు చేసిన దొంగ డాక్యుమెంట్లను చూపిస్తూ పనులు చేపట్టాడు. అయితే కేసులో ఉన్న బిల్డింగ్ పనులు ఎలా చేస్తారంటూ బాధితులు ప్రశ్నించినా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో బాధితులంతా ఒక గ్రూప్‌గా ఏర్పడి న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తమకు న్యాయం జరిగేంత వరకు ఊరుకునేది లేదంటూ చెప్పకనే చెప్తున్నారు. అయితే త్వరలోనే మీడియా ముందుకొచ్చి అన్ని ఆధారాలతో సంజీవని బిల్డింగ్ గుట్టు రట్టు చేయనున్నట్లు తెలుస్తోంది.

**– నా స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారు... కలెక్టర్‌ను కలిస్తే బెదిరిస్తున్నారు : బాధితురాలు సుజాత**

నేను అనగా మందా సుజాతరాణి, నా భర్త వెంకట్. ఫ్యాన్‌బస్తీలో నివాసం ఉంటున్నాము. ఫ్యాన్‌బస్తీలో 2001 సంవత్సరంలో నాగరాజు అనే సింగరేణి ఉద్యోగి సంజీవని చిట్‌ఫండ్ పేరుతో కంపెని పెట్టారు. ఆ బిల్డింగ్ పక్కనే నేను 150 గజాల స్థలం ఇచ్చాను. నా ఇంటి పక్కనే మేము రూపాయి రూపాయి పోగు చేసుకొని ఆ చిట్‌ఫండ్ కంపెనీలో చిట్టి వేశాను. ఇంకా స్కీమ్‌లు కూడా కట్టించాను. 2004 జనవరి నెలలో ఐదు రూపాయల వడ్డీ ఇస్తాను అంటే అందరూ స్కీం కట్టారు. నేను రూ.2 లక్షల చిట్టీ కట్టాను. మాకు డబ్బులు ఇవ్వకుండా సదరు నాగరాజు ఐపీ పెట్టి వెళ్లిపోయాడు. 2006 సంవత్సరంలో కోర్టు వారు ఆ బిల్డింగ్‌ని సీజ్ చేశారు. అప్పటి నుంచి ఎవరు రాలేదు. డిసెంబర్ నెల 2020 సంవత్సరంలో కొత్తగా ఖమ్మం నుంచి బాలాజీ అనే వ్యక్తి అక్రమంగా నేను కోర్టులో ఆ బిల్డింగ్‌ని కొన్నాను అని దొంగ డాక్యుమెంట్లు దగ్గర పెట్టుకొని ఆ బిల్డింగ్ కట్టిస్తున్నాడు. నేను అడిగితే నన్ను మొదట్లో ఓ విలేఖరితో కలిసి బెదిరింపులకు గురి చేశాడు. నువ్వు ఆడదానివి. నువ్ మమ్మల్ని ఏం చేయలేవు. ఏమైన రివర్స్ తిరిగితే నీ అంతు చూస్తామంటూ నన్ను బెదిరింపులకు గురి చేశారు. దౌర్జన్యంగా గచ్చు, గోడ పగులగొట్టి సిమెంట్ రేకులు తీసి పగులగొట్టి బోర్ వేసుకున్నాడు. నాకు ముగ్గురు ఆడపిల్లలతో ఒంతరిగా ఉంటున్నాను. నా పిల్లల కోసం ఏమీ మాట్లాడలేదు. ఎవరైనా రాకపోతారా అని ఎదురుచూస్తున్న సమయంలో కలెక్టర్ సార్ ఉత్తర్వులు ఇచ్చి సీల్ చేశారు. 13.1.2022 రాత్రి 11 గంటల సమయంలో నాకు ఫోన్ చేసి మేము పైన స్లాబ్ వేస్తున్నాము, నీవు ఏమీ మాట్లాడవద్దు అంటూ నన్ను బెదిరించారు. బాలాజీతో పాటు సదరు ప్రజాప్రతినిధితో కలిసి బెదిరించారు. సదరు ప్రజాప్రతినిధి ఫోన్ నుంచే నాకు కాల్ చేసి బెదిరించారు. ఆ బిల్డింగ్‌లో మొదటి నుంచి సదరు ప్రజాప్రతినిధి అండదండతో తనను ఎవరు ఏమీ చేయలేరంటూ గర్వంతో విచ్చలవిడిగా జనాలను బెదిరిస్తున్నారు. అని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాను. వెంటనే సార్ యాక్షన్ తీసుకున్నారు. పూర్తి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సార్ ఆదేశించారు. కోర్టులో కేసు నడుస్తూనే ఉంది. అయినా నిర్మాణ పనులు ఎలా చేస్తారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలి.

**– చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు : యెర్రా కామేష్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఫ్యాన్‌బస్తీలో ఉన్న సంజీవని బిల్డింగ్ విషయంలో అధికారులు చోద్యం చూస్తున్నారు. సదరు భవన యజమాని నుంచి భారీగానే ముడుపులు తీసుకొని నోరుమూసుకున్నారు. అందుకనే ఎలాంటి యాక్షన్ తీసుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న బహుళ అంతస్తు పనులను వెంటనే నిలిపివేయాలి. అనుమతులు లేకుండా బడాబాబులు, అధికార పార్టీ నాయకులు నిర్మాణాలు చేస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు ఇవ్వడం తప్ప యాక్షన్ తీసుకోవడం లేదు. దీంతో అధికారుల తీరుపై మరింత అనుమానం కలుగుతోంది. జిల్లా కలెక్టర్ స్పందించాలి. వెంటనే నిర్మాణ పనులు ఆపకపోతే బీఎస్పీ తరపున మరింత పోరాటాలు చేస్తాం.

# క్విజ్ కాంపిటేషన్ పోటీల్లో విద్యార్థులకు ద్వితీయ బహుమతి

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

మూడు మండలాలకు కలిపి ఇల్లందులో ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో టేకులపల్లి ఇల్లందు ఆళ్లపల్లి మండలాలకు సంబంధించిన విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్ పరీక్ష నిర్వహించారు.

ఇల్లందు మండలం విద్యార్థులు మొదటి బహుమతిగా గెలుపొందగా ద్వితీయ బహుమతి మర్కోడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గెలుపొందిన పరమ ద్వితీయ విద్యార్థులకు నగదు రూపంలోనూ ఫీల్డ్ రూపంలోనూ బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మర్కోడు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనులు ముమ్మరం

మొదటి పేజీ తరువాయి

కంది, పెసర కూడా ఎక్కడా సాగు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అదునులో వర్షాలు కురవకపోవడంతో మెట్ట పంటలైన కంది, పెసర సాగుకు రైతులు ముందుకు రావడం లేదు. నష్టపోతామేమోనని ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలోపు నాట్లు వేయడం పూర్తిగావిస్తారు. ఈలోపు ఆశించిన వర్షాలు కురిసి ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేస్తారనే నమ్మకంతో వానాకాలం వ్యవసాయ పనుల్లో భాగంగా నార్లు పోస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద ఎక్కువ శాతం నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు బయట అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకున్నారు. మరో వైపు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత యాసంగిలో అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ వానాకాలంలోనైనా అదునులో వర్షాలు కురిసి పరిస్థితులు అనుకూలిస్తే ఆశించిన దిగుబడి పొందవచ్చని అను కుంటున్న రైతులకు నిరాశే ఎదురైంది. ఇప్పుడిప్పుడే రుతుపవనాలు విస్తరిం చడంతో వాతావరణం చల్లబడి రెండు రోజులుగా అక్కడక్కడా వర్షాలు పడు తుం డడంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు అంకురార్పణ చేశారు.

# గోదావరి వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో గోదావరి వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక తయారు చేయాలని, వరద ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపునకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలన్నారు. వరదల నుంచిప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. రానున్న నాలుగు నెలల వరకు అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాక్ ఉంచాలని ఆదేశించారు. లో లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రైయిన్లు పరిశుభ్ర పర్చడం, డ్రైయిన్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్స్, అశోక్‌నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రైయిన్లను పరిశుభ్రం చేయాలని అన్నారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని అన్నారు. మంచినీరు సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, ఆర్‌అండ్‌బీ ఈఈ బీమ్లా తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలి

## టీఎస్‌యుటిఎఫ్ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు కనీస వేతనం (బేసిక్ పే) చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా సహాయ అద్యక్షుడు బీ.మురళీమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా టీఎస్‌యూటీఎఫ్ కమిటీ, దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ .. కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని ప్రతి కేజీబీవీకి రిజర్వ్ ఫండ్ లక్ష రూపాయలు ఇవ్వాలని, రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఉన్న అన్ని రకాల సెలవులను కేజీబీవీలో పనిచేసే వారికి వర్తింపు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, చర్ల–దుమ్ముగూడెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ.బాలకృష్ణ, కే.రాంబాబు, ఎస్.శ్రీనివాస్, ఎం.రూపా వినయ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

మహబూబాబాద్, జూన్27, (ప్రభాతవార్త)

ఐసిడిఎస్ పరిరక్షణకై అంగన్వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 16న ఆదిలాబాద్‌లో జీపుజాత ప్రారంభమై మంగళవారం మహబూబాబాద్‌కు చేరుకోవడంతో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అధ్యక్షతన వ్యవసాయమార్కెట్ వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఒక్కటి కూడా



పరిష్కారం చేయలేదని, ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచాలేదన్నారు. 2018లో టీచర్లకు 1500, హెల్పర్లకు 750, మినీ వర్కర్లకు 1250 పెంచినా బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40శాతం నిధులు తగ్గించడం వలన రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నాయి. సుప్రీంకోర్టు అంగన్వాడీ ఉద్యోగులకు 1972చట్టం ప్రకారం గ్రాట్యుటీకి అర్హులని తెలియజేసినా ఇప్పటి వరకు దీనిపై స్పందన లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా పనిభారం పెంచుతున్నాయని వీటి పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు, సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాయకులు సరోజ, తిరుపతమ్మ, మంగమ్మ, శివకుమారి, సుజాత, స్వప్న, మంజుల, సరస్వతి, జ్యోతి, పుష్ప, రమ, సంధ్య, పద్మ, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో ఉన్న కాలువను పునర్‌నిర్మించి న్యాయం చేయాలి

డోర్నకల్, జూన్27, (ప్రభాతవార్త)

మున్సిపాలిటి పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 118/1/ఈ/1/1 లో గల ఎకరం భూమిలో ఆనంద్‌శర్మ పంట పండించుకొని జీవనం సాగించు కునేవాడు. ఎర్రమట్టితండా, నాగులబండి కుంట, సత్యనారాయణకుంట ద్వారా తరతరాల ుగా వర్షపు నీరు కాలువ ద్వారా బతుకమ్మ చెరువుకు చేరుతాయి. అయితే మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన చిర్ర వీరభద్రం అట్టి కాలువను పూడ్చివేసి తన భూమికి ఆనుకొని ఇంకో కాలువను ఏర్పాటు చేశాడని దీంతో కాలువ ద్వారా పూర్తిగా పంట నష్టం జరుగుతుందని మంగళవారం ఆనంద్‌శర్మ వాపోయాడు. ఇట్టి విషయంపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పిర్యాదు చేశానని, అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని గతంలో ఉన్న



కాలువను మరల నిర్మించే విధంగా చర్యలు చేపట్టి తగు న్యాయం చేయాలని ఆనంద్‌శర్మ కోరుకుంటున్నాడు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం



కోదాడ రూరల్, జూన్ 27 (ప్రభాతవార్త)

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు పొన్నం యేసు రామానుజమ్మ, గన్నవరపు వెంకటేశ్వర్లు వాణి, పాలకి సురేష్ జ్ఞాపకార్ధం నిర్మల, వనమా వెంకటేశ్వర్లు, సుధారాణి, ఎలిజాల ప్రదీప్, గీత, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## పీవైఎల్ రాష్ట్ర మహాసభలపోస్టర్ ఆవిష్కరణ

కోదాడ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త)

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర 8వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం స్థానిక లాల్‌బంగ్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరితమైన వాగ్దానాలు చేసి నేడు రాజ్యమేలుతుందన్నారు. నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి అమలు చేయలేదని, ఉద్యోగ నోటిఫికేషను లేక నిరుద్యోగులు అభాసుపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువకులు ఐక్యమై రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర 8వ మహాసభలు జూలై 4, 5వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుని గత ఉద్యమాలను సమీక్షించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు అనంతరామయ్య, సురేష్, సైదా, రాజు, మహేష్, రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు అందజేత

గార్ల, జూన్27 (ప్రభాతవార్త)



స్టేట్ బ్యాంకు ఆఫ్ఇండియా ఆధ్వర్యంలో గార్ల బయ్యారం మండలాలలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రకటించి, ప్రశంసా పత్రాలను అందించారు. క్విజ్ పోటీల్లో గార్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మౌనిద్దిన్, వరుణ్, ప్రథమ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం విద్యార్థులు మనోజ్‌కుమార్, రెహమాన్ శాన్వాయ్ ద్వితీయ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ముల్కనూరు విద్యార్థులు స్రవంతి, సమత, తృతీయస్థానంలో నిలవగా విజేతలకు గార్ల ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ దిలీప్‌కుమార్ నగదు బహుమతి ప్రకటించి ప్రశంసా పత్రాలను ఆయన అందజారు. మొదటి బహుమతిగా 5000, ద్వితీయ బహుమతిగా 4000, తృతీయ బహుమతిగా 3000 రూపాయలను గెలుపొందిన విద్యార్థుల వారిఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగా వెంకట్రావ్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చింతనిప్పు రమేష్‌లున్నారు.

## గిరిజన సాగురైతులకు భూపట్టాలు ఇవ్వాలి

గార్ల, జూన్27 (ప్రభాతవార్త)




. పుల్లూరు ఉమ్మడి గ్రామ పంచాయితీ చిన్నబంజరా, కట్టుకుంట తండాలకు చెందిన గిరిజన రైతులు తాతముత్తాల కాలం నుండి సాగుచేసు కుంటున్న అందరికి పట్టాలు ఇవ్వాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. సాగుచేసుకుంటున్న గిరిజన రైతులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ మంగళవారం ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పంచాయితీ పరిధిలో సుమారు 1200 ఎకరాలు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిలో 1100ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారని, మిగితా 100ఎకరాల భూమికి అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టాలు రాలేదని, అనేకమార్లు కార్యాలయం చుట్టు తిరిగి విన్నవించుకున్నా అదిగో ఇదిగో అంటు కాలయాపన చేస్తున్నారని, దీని మూలంగా గిరిజన రైతులు నష్టపోతున్నారని, ఇప్పటికైనా రైతులందరికి పట్టాలు ఇవ్వాలని లేని యెడలా గిరిజన రైతులతో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి ఎం.వీరభద్రం, ఉపాధ్యక్షులు మాలోత్‌మాన్య, మండల అధ్యక్షులు సూత్రపు మనోహర్, గిరిజన రైతులు పంచిరాం, మంగిలాల్, వెంకటేశ్వర్లు, బాణోత్ లక్ష్మ, తేజావత్ సునిత, సుమిత్ర, లక్ష్మీ, తేజావత్ వెంకట్రామ్, రమేష్, సరిలాల్, హరిదాస్, తరుణ్, మోతిలాల్, తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### వైరా బస్టాండ్‌లో గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



వైరా,జూన్27,(ప్రభాతవార్త)

వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆర్‌టిసి బస్సులో తరలిస్తున్న 20 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎస్సై కిరీటి తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. చత్తీస్‌ఘడ్ నుండి ముగ్గురు యువకులు, ఒక యువతి 20 కేజీల గంజాయిని బ్యాగుల్లో హైదరాబాద్‌కు తరలించేందుకు భద్రాచలం బస్టాండ్ వదనదకు వచ్చి భద్రాచలం నుండి హైదరాబాద్ వెళ్లే ఆర్‌టిసి బస్సులో గంజాయిని తరలిస్తున్నారు. ఎక్సైజ్ పోలీసులు బస్సులను ఆకస్మిక తనిఖీ చేస్తుండగా వైరా బస్టాండ్‌లోకి వచ్చిన భద్రాచలం ఆర్‌టిసి బస్సును చాకచక్యంగా ఆపి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్సులో తరలిస్తున్న నాలుగు బ్యాగులను ఇద్దరు యువకులు, ఒక యువతిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసులు కన్నుగప్పి మరో యువకుడు పరారయ్యాడు. పట్టుబడిన వారు 19 సంవత్సరాల వయస్సు గల యువకులుగా గుర్తించారు. పట్టుకున్న గంజాయిని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. గంజాయి తరలిస్తున్న యువకులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

### ప్రతిభను వెలికి తీసే వేదిక రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్

కామేపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త)



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా రాష్ట్ర విభాగం ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జూలై 2న నిర్వహించబోయే రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్‌లో కామేపల్లి మండలంలోని 16 నుండి 35సంవత్సరాల యువతీ,యువకులు పాల్గొనాలని కామేపల్లి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్ మంగళవారం పిలుపునిచ్చారు. ఈ క్విజ్ పూర్తిగా ఆన్‌లైన్ లోనే మీరు ఉన్నచోటే మీ మొబైల్ నుంచి పాల్గొనేందుకు అవకాశం 7661899899కు మిస్డ్‌కాల్ ఇవ్వడం ద్వారా ఫోన్‌కు వచ్చే లింక్ ఓపెన్ చేసి రిజిస్టర్ చేసుకున్నాక వివరాలు నమోదు చేస్తే హాల్ టికెట్ వస్తుందన్నారు. జూలై 2న ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల మధ్యలో 60నిమిషాల్లో 60ప్రశ్నలకు సమాధానాలివ్వాలి మొదటి 3బహుమతులుగా యువకులకు లాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్ లాంటి బహుమతులతో పాటు స్మార్ట్ వాచ్, ఐపాడ్, పవర్ బ్యాంక్ హార్డ్ డ్రైవ్ లాంటి వాటిని కూడా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో మొదటి ర్యాంకు పొందిన మహిళలకు ఎలక్ట్రికల్ స్కూటర్ బహుమతిగా లభిస్తుందని అన్నారు. రిజిస్ట్రేషన్‌కు చివరి తేది జూలై 1ఉన్నందున గడువు తేదీలోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

### కుక్కల బెడదను నివారించాలని పండితాపురంలో ఆందోళన

కామేపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త)

కామేపల్లి మండలం పండితాపురంలో కానుగుల చైత్ర (4) అనే చిన్నారిపై పిచ్చికుక్క మంగళవారం దాడి చేసింది. ఈ దాడిలో చిన్నారి తీవ్రంగా గాయపడింది. దీంతో స్థానికులు ఆ కుక్కను వెంబడించి కొట్టి చంపారు. చంపిన కుక్కను తీసుకుని వచ్చి కుక్కల బెడద నివారించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ ను కూడా ప్రశ్నించారు. ఇటీవల పలువురు వ్యక్తులతో పాటు పశువులపై కుక్కలు దాడి చేయడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనను నిర్వహిస్తామని హెచ్చరించారు. కాగాకుక్కల బెడద నివారణకు సత్వరమే అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి స్పష్టం చేశారు. తద్వారా భయాందోళనలను తొలగించడం జరుగుతుందన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.




# గురుకుల విద్యాసంస్థల్లో అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుండి టెండర్ షెడ్యూల్ ఆహ్వానం

భద్రాచలం (ప్రభాతవార్త): 2023-24 విద్యాసంవత్సరానికి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టీటీడబ్ల్యూఆర్ఈ అండ్ టిఎస్ఈఎస్ గురుకుల విద్యాల సంస్థలకు మ్యాన్ పవర్ సరఫరా కోసం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన ఆసక్తిగల, ఆమోదించబడిన ఎంపనేల్డ్ అవుట్సోర్సింగ్ ఏజెన్సీల నుండి షార్ట్ టెండర్ షెడ్యూలు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 19 గురుకుల/ఈఎంఆర్ఎస్ పాఠశాలలు, ఖమ్మం జిల్లాలో 05 గురుకుల/ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో మ్యాన్ పవర్ సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఆసక్తిగల ఔట్సోర్సింగ్ ఏజెన్సీ దారులు ఈనెల 28 నుండి వచ్చేనెల మూడవ తేదీ సాయంత్రం వరకు టెండర్ షెడ్యూల్ ఫారాలు జారీ చేయడం జరుగుతుందని, వచ్చే నెల నాలుగో తేదీ నుండి సాయంత్రం 5 గంటల వరు టెండర్ ఫారాలు సమర్పించవచ్చని, వచ్చేనెల 5వ తేదీ ఉదయం 11 గంటలకు ఐటీడీఏ భద్రాచలంలో సీల్డ్ టెండర్లు తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారం ధర రూ.5వేలు రీజనల్, కోఆర్డినేటర్, ఖమ్మం ఎస్బిఐ, పిఓ, ఐటీడీఏ భద్రాచలం బ్రాంచ్‌లో చెల్లించాలని, అలాగే ఈఎండి మొత్తం రూ.1,50,000 రీజనల్, కోఆర్డినేటర్, ఖమ్మం, ఎస్బిఐ, పిఓ, ఐటిడిఏ భద్రాచలం బ్రాంచ్‌లో చెల్లించాలని ఆయన అన్నారు. టెండర్ దారులు టెండర్ షెడ్యూల్ ఫారంతో పాటు నిబంధనలు, షరతులలతోఓపాటు రీజనల్, కోఆర్డినేటర్, ఐటీడీఏ భద్రాచలం నుండి పొందవచ్చునని, షీల్డ్



టెండర్లను డిడిలతోపాటు షెడ్యూల్ ఫారంలో, ఈఎండి యొక్క రీజనల్, కోఆర్డినేటర్, భద్రాచలంలో సమర్పించాలని, టెండర్ షెడ్యూల్‌లో నిబంధనలు, షరతులు పేర్కొనబడ్డాయని, టెండర్లను రద్దు చేయడానికి లేదా వాయిదా వేయడానికి ప్రాజెక్టు అధికారి, జిల్లా కార్యదర్శి గురుకులం భద్రాచలంకు అధికారం ఉందని ఆయన తెలుపుతూ, ఏదైనా సమాచారం కోసం 9182552138 నెంబరుకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారాలు రీజనల్ కోఆర్డినేటర్ ఐటిడిఏ భద్రాచలం వద్ద కార్యాలయ పనివేళల్లో అందుబాటులో ఉంటాయని, డీడీలు మాత్రం ఎస్బిఐ బ్యాంకు నుండి తీసినవి మాత్రమే ఆమోదించబడునని ఆయన తెలిపారు.

## సెమీఫైనల్‌కు చేరిన శ్రీకాంత్ లెవెన్ జట్టు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో మంగళవారం సీతారాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ లెవెన్ జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకుంది. ఆసక్తి కరంగా సాగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం శ్రీకాంత్ లెవెన్, సీతారాంపురం వర్సెస్ కమలాపురం జట్ల మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాంత్ లెవెన్ జట్టు విజయం సాధించి సెమీ ఫైనల్‌కు దూసుకువెళ్ళింది. సీతారాంపురం జట్టులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారుడికి డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ చేతులమీదుగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కంచె ఏర్పాటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ పాయింట్ వద్ద విద్యుత్ ప్రవాహం జరిగి ఒక ఎద్దు విద్యుత్‌ఘాతానికి గురైన సంఘటన పాఠకులకు తెలిసిందే. వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు ఎర్త్ పాయింట్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంగళవారం ఐరన్ మెస్‌ను ఏర్పాటు చేశారు. ఎర్త్ పాయింట్ సమీపంలో మెస్ లేకపోవడం వల్ల వర్షాకాలంలో విద్యుత్ ప్రవహించి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా మెస్‌ను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దుమ్ముగూడెంలో ఫిజియోథెరపీ శిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల నందు మంగళవారం ఫిజియోథెరఫీ శిబిరాన్ని నిర్వహించారు. ఫిజియో థెరఫీ డా.వి.కనకనాగు ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించారు. ప్రతి మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలో ఫిజియోథెరఫీ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఉచితంగా నిర్వహించే ఈ క్యాంపులో దుమ్ముగూడెం మండలంలోని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఫిజియోథెరఫీ అవసరమైన విద్యార్థులు, ఐఈఆర్‌పీ టీచర్ రాగిని 9963280621ను సంప్రదించి ప్రతి మంగళవారం ఉచితంగా నిర్వహించే క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

సారపాక, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశ్వర్లు (డిప్యూటీ తహసిల్దార్ సివిల్‌సప్లై) ఆకస్మిక దాడులు నిర్వహించారు. వివరాలలోకి వెళితే కొద్దిరోజులుగా సబ్సీడీ గ్యాస్ సిలిండర్‌లు, చిన్న సిలిండర్‌లోకి రిఫీల్లింగ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపించడంతో అక్రమంగా గ్యాస్ సిలిండర్‌లు నిల్వఉంచిన స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 గ్యాస్ బండలను స్వాధీనం చేసుకుని వారిపై 6ఎ కేసు నమోదు చేసి, ఈ సీజ్ చేసిన సిలిండర్‌లను స్థానిక హెచ్‌పీ గ్యాస్ డీలర్‌కు స్వాధీనం చేసినట్లు డీటీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డీటీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్యాస్‌లను నిల్వఉంచినా, రిఫిల్లింగ్ చేసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మహ్మద్‌ఖాన్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ నయీమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అతిథిగా పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 29 గురువారం బక్రీద్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్లిం అందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం ముస్లింలు గోవులను వధించకుండా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించకుండా ప్రభుత్వం అనుమతించిన పశువులని వధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, మహమ్మద్ అబ్దుల్ గఫార్, అబ్దుల్ సత్తార్, హబీబ్ మొహమ్మద్, పఠాన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం బుర్రవేముల గ్రామస్తులు బుప్పాని రామకృష్ణ, నాగదేవి దంపతులు వారు కుటుంబసభ్యులు ఇచ్చిన సహకారంతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సరెళ్ల జయరామస్వామి ఇచ్చిన ఆర్థిక సహాయంతో ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ముక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామపెద్దలు, భక్తులు, పాల్గొన్నారు.

## నిరుపేదలందరికీ ఇంటి స్థలం, ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలి: సిపిఎం

సారపాక, ప్రభాతవార్త:




నిరుపేదలందరికీ ఇంటి స్థలం, ఉన్న వారికి 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ సీపీఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ సారపాక పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అర్హత కలిగిన పేదవాళ్ళకి ఇట్టి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని స్థలం ఉన్నవారికి 5 లక్షలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని అనానరు. పోడు సాగు చేసుకుంటున్న పోడు రైతులకి ఈ మండలంలో పదివేల ఎకరాల భూమి పోడు సాగు రైతులు చేతిలో ఉందని 2019లో బూర్గంపహాడ్ మండలంలో దరఖాస్తులు 2000 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి అందరికీ జూన్ నెల 30 నుండి పోడు పట్టాలు ఇస్తామని, ప్రభుత్వం చెబుతుంది అందుకు అందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, శ్యామల అజయ్‌కుమార్, కందుకూరి నాగేశ్వరరావు, ఎస్‌కే.అబిదా, గుంటక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, వై.అప్పారావు, బర్ల తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేసిన డాక్టర్ తెల్లం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ప్రస్తుత కాలంలో చిన్నారులతో సహా అందరూ సెల్ఫోన్లకు అంకితమై సెల్ఫోన్లో ఆటలు ఆడుతూ రేడియేషన్కు గురవుతున్నారని డాక్టర్ తెల్లం వెంకటరావు తెలిపారు. భద్రాచలంలోని కొత్తపేట కాలనీలో ఏడు పెంకుల ఆట ఆడి ప్రతిభ కనబరిచిన మహిళలకు యువకులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వకాలంలో సెల్‌ఫోన్లు లేకపోవడం వల్ల అందరూ కబడి కోకో ఏడు పెంకులాట వంటి ఆటలు ఆడి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే వాళ్ళని అన్నారు. ఈరోజుల్లో అంతా మొబైల్ ప్రపంచంగా మారి అందరూ రేడియేషన్ గురై రేడియేషన్ వల్ల శరీరంలోని కొన్ని కణాలు పాడవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు రత్నం రమాకాంత్, బాంబోతుల రాజీవ్, యూత్ కార్యదర్శి వెంకట్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పడకేసిన పారిశుద్ధ్యం - పట్టించుకోని పాలకులు

మునగాల, జూన్ 27 (ప్రభాతవార్త)

పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామాలభివృద్దే దేశాభివృద్ధిగా ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతుంటారు. అటువంటి గ్రామాలు నేడు పారిశుధ్య లోపంతో కొట్టుమిట్టాడు తున్నాయి. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు, మండలంలోని ఆయా గ్రామ శివారుల్లో పెంట కుప్పలు దర్శనమిసు_న్నాయి. మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మిస్తున్నప్పటికీ చాలా వరకు గ్రామాల్లో సీసీ రోడ్ల వెంబడి డ్రైనేజిల నిర్మించకపోవడంతో గృహావసరాలకు వినియోగించిన వ్యర్థపు నీరు వీధుల వెంట నిలిచిపోతుంది. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహించుకుంటున్న క్రమంలో



పడేసిన వ్యర్థాలు, చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోతుంది. పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు వేర్వేరుగా సేకరించాల్సి ఉండగా సిబ్బంది కొరత, అదనపు పని భారం కారణంగా చెత్త సేకరణలో జాప్యం జరుగుతుంది. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో పారిశుధ్యం లోపించి సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో మురుగు కాలువలు పూడిక తీయడం లేదని దీంతో కాలువలు పూడిపోయి మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని, దోమలు వృద్ధి చెంది ప్రజలు రాత్రి వేళల్లో నానా అవస్థలు పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఏపుగా పెరిగి పరిస్థితి ఇబ్బందిగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పరిసరాలను శుభ్రం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తక వ్యాపారం

మునగాల, జూన్ 27 (ప్రభాతవార్త)

పాఠశాలల్లో పుస్తకాల వ్యాపారం చేస్తున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పోటీతత్వం నెలకొనడంతో గతంలో అన్ని పాఠశాలల పోటీతత్వానికి అలవాటుపడి ఉచిత రాయితీలు పెట్టిన విద్యా సంస్థలు ఒక్క సారిగా పుస్తక వ్యాపారంతో వృద్ధి చెందు తున్నారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో పుస్తకాలు ఉంటే సక్రమంగా డబ్బులు చెల్లించరని వారికి సంబంధించిన వారితో వ్యాపారం చేయిస్తూ ఆయా పాఠశాలల పుస్తకాలు అక్కడ దొరుకుతాయని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారు సూచించిన దుకాణాల్లోనే పుస్తకాలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నర్సరీ నుండి పుస్తకాల ధరలు భారీగా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకువచ్చిన డబ్బులకు రెండు, మూడు పుస్తకాలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ పుస్తకాలు రూ. 500 నుండి 1000 వరకు ఉంటుంది. ఎల్‌కెజి, యుకెజి పుస్తకాలు రూ. 2 వేలు, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు రూ. 3 వేల నుండి 5 వేల వరకు ఉండడంతో విద్యార్థుల తల్లి దండ్రులు లబోదిబో మంటున్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఫీజులో రాయితీ కల్పించి పుస్తకాలపై వ్యాపారం చేస్తూ తమదైన శైలిలో పాఠశాలలను నడిపిస్తున్నారు. పుస్తకాలు కొనుగోలు చేసే విషయంలో రాయితీ లేకపోగా ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదేమిటని ప్రశ్నిస్తే తమ చేతిలో ఏమీ లేదని, స్కూల్ యాజమాన్యాలతో మాట్లాడాలని చేతులు దులుపుకుంటున్నారు. ప్రశ్నించిన వారు సైతం పాఠశాలలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తారని ఆలోచనతో చేసేదేమీ లేక మిన్న కుండిపోతూ పుస్తకాలు చెప్పిన ధరలకే పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. ఫీజు రాయితీలో కాస్త పుస్తకాల ధరల్లో కలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు భారంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు పుస్తకాల అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు గద్దర్ మద్దతు

సూర్యాపేట, జూన్ 27, (ప్రభాతవార్త):

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 104 రోజులుగా చేస్తున్న పాదయాత్రకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరోసారి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామంలో పాదయాత్ర చేస్తున్న భట్టి విక్రమార్కతో కలిసి ఆయన కూడా ముందుకు నడిచారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ వద్ద భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర చారిత్రాత్మకమైందని అన్నారు. ప్రజాపార్టీని రిజిస్టర్ చేసిన తరువాత ఒక పార్టీగా మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. పదేళ్ల నుంచి సాగుతున్న నియంతల పాలనకు గుణపాఠాలు ప్రజలంతా చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్కలా పల్లెల్లోకి వెళ్లాలన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటిని ఒక బూత్‌గా ఓట్ల



శక్తిగా మార్చి నియంతల పాలనకు ముగింపు పలకాలన్నారు. గత పదేళ్లుగా సాగుతున్న పాలనపై యువత ఒక మంచి నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ ఓట్లేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అధ్వాన్న రహదారితో అవస్థలు

నడిగూడెం, జూన్ 27 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురం గ్రామంలో డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గుంతలతో నిండిపోయింది. వర్షాకాలంలో గుంతల్లో నీరు చేరి బురదమయంగా మారి ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా ఎంతో మంది వ్యవసాయ పొలాలకు వెళ్లి వస్తుంటారు. గ్రామపంచాయితీ సిబ్బంది తడి, పొడి చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు అధ్వాన్నంగా తయారవడంతో ఇబ్బందిగా మారింది. పాదచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు



విన్నవించినప్పటికీ నిధులు మంజూరు కాలేదు. అంతే కాకుండా వ్యవసాయ బావుల వద్ద మోటార్లను రైతులు ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం మోటార్ల వద్దకు వెళ్లి రావాలంటే నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి రోడ్డు మరమ్మత్తులు జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్‌టిసి డిపోలో రక్తదాన శిబిరం

కోదాడ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త)

టిఎస్‌ఆర్‌టిసి అన్ని డిపో యూనిట్లలో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. మంగళవారం కోదాడ ఆర్‌టిసి డిపోలో రెడ్‌క్రాస్ సూర్యాపేట వారి సహకారంతో ఇంచార్జి డిపో మేనేజర్ సురేందర్ ఆధ్వర్యంలో రక్తదాన



శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 28 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి. సైదులు, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది, ఆర్‌టిసికార్మికులు పాల్గొన్నారు.




## టిఎస్ ఆర్టీసి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మధిర,జూన్27(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం మంగళవారం చేపట్టిన రక్తదాన శిబిరం మధిర డిపోలో కొనసాగింది. డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని డిపో మేనేజర్ దేవదానం ప్రారంభించారు. ఈశిబిరంలో ఆర్టీసి ఉద్యోగులు,స్వచ్ఛంధసంఘాలకు చెందిన వారు, ఉపాధ్యాయులు,రాజకీయనాయకులు పలువురు స్వచ్ఛంధంగా రక్తదానాన్ని చేసారు. ఈసందర్భంగా డిఎం దేవదానం మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మరో ముగ్గురిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునన్నారు.18నుండి 60ఏళ్ళ వయస్సు కలిగిన ప్రతి ఒక్కరు నిర్ణీతకాలంలో తరచుగా రక్తదానం చేయవచ్చునన్నారు. ఆర్టీసి సంస్థ చేపట్టిన సేవాకార్యక్రమాలలో బాగంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో రక్తదానం చేసిన వారికి హెడ్‌డిఎఫ్‌సిబ్యాంక్, యూనియన్‌బ్యాంక్, వాకర్స్ క్లబ్,శిరీషరాజుల ఆధ్వర్యంలో పండ్లు,జ్యూస్,ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందచేసారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కనకపూడిఅనిల్‌తో పాటు వైద్యసిబ్బంది రక్తసేకరణ చేసారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ



మధిర,జూన్27(ప్రభాతవార్త)

పేదవర్గాలకు చెందిన వివిధ వ్యాధులతో వైద్యచికిత్సలు పొందిన వారికి మధిర ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్‌నాయకులు మంగళవారం లబ్ధిదారులకు అందచేసారు. ఈకార్యక్రమంలో మండలకమిటీ అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్,ఎఎంసి మాజీ ఛైర్మన్ రంగాహనువ ంతరావు, దారాబాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, రొంపిమళ్ళ సర్పంచ్ మదార్‌సాహేబ్, పారుపల్లి విజయ్‌కుమార్‌లతో పాటు పలువురు ఉన్నారు.

## నేడు మడుపల్లిలో మెగా వైద్యశిబిరం

మధిరటౌన్,జూన్27(ప్రభాతవార్త)

మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో బుధవారం మెగావైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు భరత్‌విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి తెలిపారు. గ్రామంలోని రైతువేదిక వద్ద ఎర్నెస్ట్‌పాల్ నేతృత్వంలో మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈవైద్యశిబిరంలో అన్ని రకాలరోగాలకు సంబందించిన వైద్యులతో పాటు ప్రత్యేకించి క్యాన్సర్‌వ్యాధికి చెందిన అన్ని రకాల వైద్యపరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, ఉచితంగా పరీక్షలతో పాటు మందులను ఇవ్వడంజరుగుతుందని తెలిపారు. ఈశిబిరాన్ని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. మడుపల్లితో పాటు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఈవైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కౌన్సిలర్‌లు మేడికొండకళ్యాణికిరణ్,తొగరు వరలక్ష్మిఓంకార్‌లతో పాటు గ్రామనాయకులు ఉన్నారు.




## ప్రయాణీకుల ఇబ్బందులు పట్టించుకోని రైల్వేశాఖ

**- రైల్వేలైన్ సాధన కమిటీ చైర్మన్ పాండురంగాచార్యులు**

*కొత్తగూడెం టౌన్, జూన్ 27 - ప్రభాతవార్త:*

సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి కేవలం బొగ్గు రవాణా చేసి సొమ్ము చేసుకోవడానికి మాత్రమే చూస్తుంది తపప ప్రయాణీకుల ఇబ్బందులు గమనించడం లేదని, ఈ విషయం భారత రాష్ట్రపతికి, రైల్వే మంత్రికి, ప్రధానమంత్రికి రైల్వే అధికారులకు వివరంగా మెయిల్ చేసినా స్పందించడం లేదని కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు ఆరోపించారు. గిరిజన ప్రాంతమైన, పారిశ్రామిక ప్రాంతమైన, జిల్లా హెడ్ క్వార్టర్ అయిన కొత్తగూడెం నుంచ వేల మంది ప్రయాణీకులు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారని, దురదృష్టం ఏమంటే కరోనా తర్వాత దేశం మొత్తంలో అన్ని రైళ్ల ప్రారంభించినా కొత్తగూడెం నుంచి ఏడు రైళ్ల వచ్చి పోతూ ఉండగా ఇప్పుడు కేవలం రెండే రైళ్ల మాత్రమే ఉంరారని, గత నెలలో 15 రోజులు మరలా ఈ నెలలో 10 రోజులు నుంచి రైళ్ల లేవని, దీని వల్ల ప్రయాణీకులు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం ఒక్క ప్యాసింజర్ నుంచి మిగతఆ రెండు ప్యాసింజర్ రద్దు చేయడంతో ప్రయాణీకుల కష్టాలు వర్ణణాతీతం అన్నారు. హైదరాబాద్‌కు బస్సు ప్రయాణం చేయాలంటే రూ.700 అవుతుందని, అంత ఖర్చుతో కుటుంబ సమేతంగా వెళ్లి రాలేదరని, ఈ విషయాన్ని రైల్వే అధికారులు ఆలోచించాలని అన్నారు.

## పిచ్చయ్య అంతిమయాత్రలో పాల్గొన్న సీపీఐ నాయకులు

*చుంచుపల్లి, జూన్ 27 - ప్రభాతవార్త:*



విద్యానగర్ కాలనీ ఉప సర్పంచ్ వనమా శ్రీలక్ష్మి భర్త వనమా పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు మంగళవారం జరిగిన ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. పాడెమోసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, డాక్టర్ రమేష్‌బాబు, వాసిరెడ్డి ప్రసాద్, వెంకన్న, శ్రీను, కరిష రత్నకుమారి, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, జ్యోతి, షాహీన్, షమీమ్, శ్రీలత, శాంతి, లావణ్య ఈ అంతిమయాత్రలో ఉన్నారు.

## క్రీడా పాఠశాలలో 4వ, 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఎంపికలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 27 - ప్రభాతవార్త:*

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, జిల్లాకలెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మండల స్థాయిలో ఎంపికలు ఎంఈవో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జూలై 1 నుంచి 5వ తేదీ లోపు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు. రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ, 5వ తరగతిలో ప్రవేశాల కోసం సంబంధించిన మండల స్థాయి ఎంపికల వివరాల గురించి స్థానిక ఎంఈవోను సంప్రదించాలని, మండల స్థాయి ఎంపికలకు హాజరయ్యే బాలబాలికలు సంబంధిత సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరుకావాలని చెప్పారు. ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి పొందిన వయస్సు, విద్యార్హత సర్టిఫికెట్, ఎంఆర్‌వో, పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ పొందిన పుట్టిన తేదీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం వెంట తీసుకురావాలని చెప్పారు.

## 'దేవకి' మేడంకు డాక్టరేట్

**- అభినందించిన సింగరేణి మహిళా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు**

*కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:*



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కంప్యూటర్ శాస్త్ర విభాగాధిపతి దేవకి మేడంకు డాక్టరేట్ వచ్చింది. సీవీ గురురావు డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఎనేబుల్ ఫ్రేమ్‌వర్క్‌ఫర్ ఎఫిషియెంట్ ఎర్లీ బ్రెయిన్ స్ట్రోక్ డిటెక్షన్ అనే అంశంపై సమర్పించిన థీసిస్ పరిశోధనాత్మక గ్రంథమునకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల ఎడ్యుకేషన్ జీఎం వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ నికోలస్, ప్రిన్సిపాల్ శారద, ఇతర సిబ్బంది, అధ్యాపకులు అభినందించారు. లెక్చరర్ దేవకి సాధించిన ప్రగతిలో భర్త మాధవ్‌నాయక్ ప్రోత్సాహంతో చాలా గణనీయమైందని చదువుమీద శ్రద్ధ ఆసక్తిని గమనించి పెళ్లైన తర్వాత కూడా రెగ్యులర్‌గా డిగ్రీ మహిళా కళాశాలలో పూర్తి చేయించారు.

## తుంగారంలో గడపగడపకు బీఎస్పీ

*చంద్రుగొండ, జూన్ 27 - ప్రభాతవార్త:*



మండలంలోని తుంగారం గ్రామంలో గడపగడపకు బహుజన్ సమాజ్ పార్టీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బహుజన రాజ్య స్థాపన కోసం ప్రతీ ఒక్కరూ తరలి రావాలని, బీఎస్పీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇనుపనూరి పిచ్చయ్య యాదవ్, చంటి, నవీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచేందుకు క్విజ్ పోటీలు

*కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:*

విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఎంపొందించేందుకు ఉద్దేశంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని 71 స్కూల్స్ నుంచి విద్యార్థులను గుర్తించి 6 కేంద్రాల్లో క్విజ్ నిర్వహించారు. క్విజ్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చారురర. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జూలై 4వ తేదీన జిల్లాస్థాయిలో పోటీ నిర్వహించనున్నారు. కొత్తగూడెం కేంద్రంలో ఆనందఖని ఉన్నత పాఠశాలలో మేనేజర్ రాజబాబు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. లీడ్ బానయంకు మేనేజర్, ఎస్‌బీఐ పోస్టాఫీస్ ఏరియా మేనేజర్, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



## త్యాగనిరతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ

**- ముస్లింలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**- పాల్వంచ డీఎస్పీ వెంకటేష్**

*పాల్వంచ క్రైం, జూన్ 27 - ప్రభాతవార్త:*



త్యాగ నిరతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను పట్టణ, మండల ముస్లీం సోదరులు గురువారం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక డీఎస్పీ వెంకటేష్ కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో పట్టణానికి చెందిన పలువురు ముస్లీం ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఈదుల్ జుహా (బక్రీద్) పండుగను నిర్వహించుకోవాలన్నారు. పట్టణ పరిధిలోని ఇందిరానగర్, పాత పాల్వంచలో గల ఇద్గాలలో పండుగ ప్రత్యేక నమాజ్ గురువారం ఎనిమిది గంటలకు ప్రారంభమై తొమ్మిది గంటలలోపు ముగుస్తుందని, ముస్లీం నాయకులు డీఎస్పీ దృష్టికి తీసుకొని రావడంతో ఆ సమయంలో ఈద్గాల వదనద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ వినయ్‌కుమార్‌ను, పట్టణ ఎస్సైలు నరేష్, ప్రవీణ్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, షాదీకానా చైర్మన్, జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు ఒడీ ఫయాజుల్ హాసన్, మీరా సాహెబ్, జైనుల్లా బుద్దీన్, ఖాజా, అక్బర్, కలీం, మౌలానా ఖురేషి, కబీర్, మస్తాన్ ఖురేషి, ఎండీ మంజూర్ ఖాన్, రషీద్, ఖాజామియా గౌస్‌లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ

*కొత్తగూడెం టౌన్:, జూన్ 27 - ప్రభాతవార్త:*



ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రకాంత్ నివాస్ తన పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెంలోని రైటర్‌బస్తీ గొల్లగూడెంలో నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తాను అందించారు. కుటుంబ సభ్యులు ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు సాయం చేయడానికి మరిన్ని హస్తాలు తోడుగా రావాలని వారు కోరారు.

## చైర్‌పర్సనర్‌కు సన్మానం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 27 - ప్రభాతవార్త:*



శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో కొత్తగూడెం మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్రస్థాయి అవార్డును సాధించిన సందర్భంగా, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌గౌడ్‌ల చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రవికుమార్, రాజశేఖర్, ఫయాజుద్దీన్, జన్ను కుమార్, సంపత్, పిల్లి ప్రకాష్, చలం ,నాగ మల్లేశ్వరరావు, టీఆర్ఎస్ రాజు, గౌస్, మైరుద్దీన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విజయలక్ష్మి పాదయాత్ర

*ఇల్లెందు రూరల్, జూన్ 27 - ప్రభాతవార్త:*

ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బానోత్ విజయలక్ష్మి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర చేశారు. కొమ్ముగూడెం, వేపలగడ్డ, రాజ్యాతండా, మామిడి గుండాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలను కలిసి వారి బాగోగులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సురేష్, వీరు, శోభన్, రమేష్, సక్కు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెచ్చా చొరవతో మారుమూల గ్రామాల్లో వేగంగా అభివృద్ధి

**-రేగులగుంటకు రూ.1.58 కోట్లతో బీటీ రోడ్డు**

**-సమస్యకు పరిష్కారం లభించడంతో ఎమ్మెల్యేకు ప్రజల కృతజ్ఞతలు**



*ములకలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త :*
ములకలపల్లి మండలంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో మారుమూల గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలు సంతోషంగా ఉండాలనే ఆలోచనతో ఎమ్మెల్యే అభివృద్ధిలో ముందుకు సాగుతున్నారని ప్రజలు ఆయన పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మారుమూల గ్రామమైన రేగులగుంటను ఎమ్మెల్యే మెచ్చా మంగళవారం సంబంధిత



అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అక్కడ ప్రజల సమస్యలను అడిగి ఆ సమస్యలను తక్షణమే అధికారులతో ఫోన్లో మాట్లాడి, దగ్గరే ఉన్న వివిధ శాఖల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో కోంద్రు ప్రసాద్ వింత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి వారికి రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే పింఛన్ వచ్చేలా చూస్తామని కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ములకలపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ నిరుపేదల కలసాకారం చేసేందుకు నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించి అక్కడ ప్రజలతో కాసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ లబ్దిదారులు ఇళ్ల మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే అక్కడ రోడ్డు కావాలని, బృహత్‌పల్లెప్రకృతివనం నుంచి వచ్చే వరదవల్ల ఇబ్బంది కలుగుతుందని, కరెంటు మీటర్ పేర్లు మార్చడం, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను ఆయనకు వివరించగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని, కేసీఆర్ నియోజకవర్గానికి అన్నివిధాలుగా అండగా నిలిచారని వారికి వివరించి రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తాను ఈ పర్యటన చేశానని, మారుమూల గ్రామమైన రేగులగుంటలో రూ.1.58కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని,, అంతేకాకుండా రూ.10లక్షలతో సీసీ రోడ్డు ఏర్పాటు చేశామని, 37 మందికి పోడు భూములకు సంబంధించి పట్టాలు మంజూరయ్యాయని, ప్రతిఒక్కరికీ అండగా ఉండటమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, తహశీల్దార్, ఎంపీవో లక్ష్మయ్య, పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్‌శాఖల అధికారులు, మండల నాయకులు, వార్డుసభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 27 - ప్రభాతవార్త:*



యువత దేశానికి ఆదర్శం అని, యువ శక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. వచ్చేనెల 2వ తేదీన నిర్వహించే ఈ ఆన్‌లైన్ క్విజ్ పోటీల కోసం యువతీ యమువకులు, విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణ పరిధిలోని ఉమెనసస్ కాలేజీ, ప్రియదర్శిని కాలేజీలో పాల్గొని రాజీవ్‌గాంధీ యూత్ డిక్లరేషన్ కాంపిటేషన్‌కు సంబంధించిన వివరాలను ఆయన తెలియజేశారు. దగ్గరుండి విద్యార్థులతో ఆన్‌లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో బాధపడుతున్న సందర్భంలో ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. ఈ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి నియోజకవర్గం వారీగా బహుమతులు అందజేస్తారని అన్నారు. అత్యధికంగా యువకులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాయల శాంతయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజు, ఏలూరి రాజేష్‌కుమార్, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో స్వచ్ఛత పక్వాడ

*కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఏరియా జీఎం కార్యాలయంలోని పరిసరాలను పరిశుభ్రం చేయించి కార్యక్రమానికి ఇంచార్జి జీఎం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడినడ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, డీజీఎం ఫైనాన్స్ టి. రాజశేఖర్, డీజీఎం మోహన్, డీజీఎం సర్వే సదానందం, ఇంచార్జి పర్చేస్ మాధవ్, ఐటీ మేనేజర్ శేషశ్రీ, పర్స నల్ డిపార్ట్‌మెంట్ సీనియర్ పీవోలు మజ్జి మురళి, సుధాకర్, సింగరేణి సేవా సమితి కో ఆర్డినేటర్ సాగర్, ఇతర జీఎం ఆఫీస్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.






# బీఆర్‌ఎస్ నేత కుమారుడి మృతికి సంతాపం

*పాల్వంచ, జూన్ 27 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కలవల రాణి, ఆటో యూనియన్ నాయకులు కలవల సత్యంల కుమారుడు మణికంఠ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మంగళవారం సోనియానగర్‌లోని వారి నివాసంలో మణికంఠ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట కందుకూరి రాము, దారా చిరంజీవి, మాలోత్ కోటి, రాంబాబు, నవభారత్ ఆనంద్, భూక్యా వీరన్న, అక్బర్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# విద్యార్థులంతా వందశాతం హాజరయ్యేలా ప్రత్యేక బాధ్యత వహించాలి

**- ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జి డీడీ డేవిడ్‌రాజ్**

*పాల్వంచ, జూన్ 27 - ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు వందశాతం హాజరయ్యేలా సంబంధిత హెచ్‌ఎంలు, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక బాధ్యత వహించి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇంచార్జి డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో దమ్మపేట ఏటీడీవో పరిధిలోని హెచ్‌ఎంలు, వార్డెన్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులకు పైన అవుతున్న పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం చాలా తక్కువగా ఉందని, పిల్లల హాజరుశాతం తక్కువగా ఉండటంతో ఐటీడీఏ పీవో చాలా సీరియస్‌గా ఉన్నారని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థుల గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి తప్పనిసరిగా జాయిన్ అయేనయలా చూడాలని అన్నారు. హెచ్‌ఎంలు మాత్రం వారికి ఇచ్చిన ప్రగతిని పిల్లఉల వంద శాతం ఉండేలా చూడాలని, పదో తరగతిలో పాస్ అయిన విద్యార్థులు ఏ కాలేజ్‌లో జాయిన్ అయ్యారో వాటికి సంబంధించిన వివరాలను సేకరించి పత్రిపాదనలు తనకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణయ్య, దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లు పాల్గొన్నారు.



# బోన్ క్యాన్సర్ బాధితుడికి చేయూత

**- ఆర్థికసాయం చేసిన చలువాది ప్రకాష్ దంపతులు**

**- 'వార్తా' కథనంతో ముందుకొస్తున్న దాతలు**



*పాల్వంచ, జూన్ 27 - ప్రభాతవార్త:*
అసలే వారిది నిరుపేద కుటుంబం... అందరూ తండ్రి సంపాదన మీదనే బ్రతుకుతున్నారు... పిల్లలను పెంచి పెద్దవాళ్లను చేసి చేతికందిన తర్వాత తన కష్టాలు తీరాయిలే అనుకుంటున్న తరుణంలో బోన్ క్యాన్సర్ వ్యాధి రూపంలో ఆ తండ్రిపై మరింత భారం పడింది. చేతికందిన కొడుకు బోన్ క్యాన్సర్‌తో బాధపడుతుంటూ ఆ తండ్రి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రోధిస్తున్నాడు. ఆటోనడుపుతూ వచ్చిన డబ్బులతో కుటుంబ పోషణతో పాటు కుమారుడికి వైద్యం చేయించుకుంటున్నారు. అయినా కానీ మెరుగైన వైద్యం కోసం లక్షలు వెచ్చించలేని దీన స్థితిలో ఉన్నారు. కొత్తగూడెం బాబూక్యాంప్‌కు చెందిన పెరిక రాజేష్ - స్వరూప దంపతుల కుమారుడు రాహుల్‌కు వివాహం జరిగి ఏడాది అయింది. అంతలోనే ఆయనకు బోన్ క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. తండ్రి ఆటో నడిపి జీవనం సాగిస్తూ కుటుంబ పోషణ చేస్తున్నాడు. వారి దీన స్థితిని చూసి 'వార్తా' పత్రికలో 'ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు' అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ శీర్షిక చూసిన పాల్వంచలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ట్రస్టు వ్యవస్థాపకులు చలువాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తక్షణ అవసరం నిమిత్తం రూ.5 వేలు నగదును పాల్వంచలోని తన నివాసంలో అందించారు. దాతలు ఎవరైనా ఉంటే ఇలాంటి నిరుపేద కుటుంబానికి సాయం చేయాలంటూ వారు వేడుకున్నారు. తమకు సాయం అందించినందుకు రాజేష్, స్వరూప దంపతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మణుగూరు ఏరియాలో సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసుకోవాలి

**-టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మణుగూరు ఏరియాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం పీకే ఓసీ గనిని సందర్శించి అక్కడి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని గనులు, డిపార్టుమెంట్లు కార్యాలయాలతోపాటు ఏరియాలోని కాలనీల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఏరియా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, సీహెచ్ అశోక్, శంకర్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీని బలోపేతం చేయాలి

**-ప్రజా సమస్యలపై పోరాటాలు**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



ప్రతి ఒక్క కార్యకర్త పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నారు. పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని కార్యకర్తలను పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డిపుల్లారెడ్డి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, అక్కి నర్సింహారావు, తోట రమేష్, ఎస్వీ నాయుడ, దశరథం, సర్వర్, సోందె కుటుంబరావు, వీరయ్య, రాములు, భిక్షం పాల్గొన్నారు.

## స్వచ్ఛత పక్షోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*
సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఓసీ నందు స్వచ్ఛత పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికులు కలిసి గని ఆవరణంలోని కలుపు మొక్కలు, చెత్తచెదారం తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పీవో శ్రీనివాసచారి, రాజేశ్వరరావు, భాస్కర్, కిషన్‌రాం, ఎ.శ్రీనివాస్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు వ్యాస రచన పోటీలు..**
సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో మంగళవారం పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ నందు స్వచ్ఛత పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం సర్వరూపారాణి, జె.శ్రీనివాసరావు, ఎండీ హుస్సేన్‌ఖాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్విజ్ పోటీలు



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*
మణుగూరు జిల్లా పరిషత్ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు మణుగూరు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆల్‌ఇండియా ఫైనాన్సియల్ లిటరసీ పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మణుగూరు, కరకగూడెం, అశ్వాపురం, పినపాక మండలాల విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి మణుగూరు కో ఎడ్యుకేషన్ హైస్కూల్‌కు చెందిన టీజీ దీక్షిత, ఎం.అమూల్యలు ప్రథమ బహుమతి, పినపాక మండలం ఏడూళ్ల బయ్యారంకు చెందిన నాగబాబు, సాత్వికలకు ద్వితీయ బహుమతి, పినపాక మండలానికి చెందిన ఎ.శివసాయి, మధురశ్రీలు తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎస్‌బీఐ వారు రూ.5వేలు బహుమతిగా పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ బి.రాములు, సీఎఫ్ఎల్ కౌన్సిలర్ లక్ష్మన్, హెచ్ఎం పటేల్ లక్ష్మీనారాయణ, ఎస్‌కే మీరాహుస్సేన్, జ్యోతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో పాతాళంలో ప్రజాస్వామ్యం

**-జులై 2న ఖమ్మం సభకు భారీగా జన సమీకరణ**

**- పినపాక నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**

**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు**

**-పినపాక నుండి 10వేల మంది జన సమీకరణ**

**-మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*
రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం పాతళానికి పోయిందని సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో ప్రజలకు అన్యాయం జరుగుతోందని కల్వకుంట్ల కుటుంబానికే అన్ని ఉద్యోగాలు అని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డిలను ఢిల్లీలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కలవడం జరిగిందని, వచ్చే నెల 2న పెద్ద ఎత్తున శీనన్న సైన్యం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఖమ్మంలో జులై 2న జరిగే సభ కనివినిఎరుగని రీతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ భారీ బహిరంగ సభకు పినపాక నియోజకర్గం నుండి 10 వేల మందిని తరలించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జన సమీకరణ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి గ్రామం నుండి పెద్ద సంఖ్యలో బహిరంగ సభకు తరలి రానున్నారని ఆయన కోరారు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీఎం కేసీఆర్ అద్భుతమైన అబద్దాలు అందంగా చెబుతున్నారన్నారు. బంగారు తెలంగాణ పేరుతో అప్పుల, అవినీతి తెలంగాణగా మార్చి ప్రజలను ఆగం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఇప్పుడు కొత్త పథకాల పేరుతో సీఎం కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. ఓట్ల కోసమే కొత్త పథకాలు అన్నారు. కేసీఆర్ హఠావో తెలంగాణ బచావో నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం ముందుకు పోతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ కేవీ రావు, పుచ్చకాయల శంకర్, పల్లపు తిరుమలేష్, వి.వెంట్రావ్‌గౌడ్, సుబ్బారెడ్డి, కనకయ్య, మాదాడి రాజేష్, బల్లెం సురేష్, పాతూరి వెంకన్న, కట్కూరి శ్రీను, చింతల కృష్ణ, రాజు, రాము, హరికృష్ణ, మధు, మైబూబ్ పాల్గొన్నారు.

# విజయవంతమైన ఆర్టీసీ సామూహిక మెగా రక్తదాన శిబిరం

## -శిబిరాన్ని ప్రారంభించిన ఆర్టీసీ ఆర్ఎం ఎం.ఈ.ప్రభులత



ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త): సమాజంలోని అన్ని దానాల్లో ఉత్తమమైన దానం రక్తదానం మాత్రమే అని, ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అవుతుందని, రక్తదాతలు అందరూ ప్రాణదాతలేనని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎం.ఈ.ప్రభులత పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ పిలుపు మేరకు ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్త రక్తదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మంలోని ఆర్టీసీ నూతన ప్రయాణ ప్రాంగణం సమావేశ మందిరంలో ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ డిపో మేనేజర్(ట్రాఫిక్) రామిశెట్టి రామయ్యల ఆధ్వర్యంలో ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఎ.వి.గిరిసింహారావు పర్యవేక్షణలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన సామూహిక మెగా రక్తదాన శిబిరాన్ని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎం.ఈ.ప్రభులత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం ప్రభులత మాట్లాడుతూ.. సమాజంలో చాలా మంది వ్యక్తులు, సంస్థలు రకరకాల దానాలు చేస్తూ ఉంటారాన్నరు. అయితే ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై, ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి మనిషిని కాపాడేందుకు అవసరమైన రక్తాన్ని దానం చేయడం అన్నిటికంటే మించిన దానమని పేర్కొన్నారు. ప్రతి మనిషి శరీరం ఒక కర్మాగారంలాగా రక్తాన్ని తయారు చేస్తున్నందుకు గర్విం‌చాలన్నారు. మంచి కార్యక్రమంలో భాగస్వాములైన ఆర్టీసీలోని పలు విభాగాల ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, అద్దె బస్సు యజమానులు, డ్రైవర్లు, కళాశాల విద్యార్థులు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులందరిని ఆమె అభినందించారు. ఆర్టీసీ ఎండి పిలుపు మేరకు సామాజిక బాధ్యతా కార్యక్రమమైన రక్తదాన శిబిరాల్లో పాల్గొనడానికి ప్రతి ఇంటికి ఒకరు సిద్ధం కావాలని ఆర్ఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు బాలు, మహమ్మద్ ఫసీలు, స్టాఫ్ నర్సులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ వి.సతీష్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్స్ బస్ స్టేషన్ ఆర్.రఘుబాబు, ఉద్యోగుల సంక్షేమ మండలి సభ్యులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు, ఆర్టీసీ ఉద్యోగులు అనిత, అయోధ్య, మాధవరావు, పర్వీనా, రంజన్, పాల్గొన్నారు.




# వరప్రదాత షిర్డీ సాయి మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణము

## -41000 తమలపాకులతో బాబా వారికి అలంకరణ



ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త): ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డీ సాయి మందిరం వార్షికోత్సవం గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా శ్రీ సాయినాధునికి నాగవల్లీ దళములతో (41000 తమలపాకులతో) అర్చన తదుపరి కనమర్లపూడి శ్రీనివాసరావు బృందం వారిచే హనుమాన్ చాలీసా పారాయణము, మన్యపాశుపత హోమము, సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము,



చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, అర్వపల్లి నిరంజన్, వెంకట జగన్మోహన్ రావులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

## - చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు : కామేష్

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 27 - (ప్రభాతవార్త):



పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ప్యూన్‌బస్తీలో అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్యూన్‌బస్తీలో అక్రమ నిర్మాణం జరుగుతున్న బహుళ అంతస్తు ఎదుట నిరసన తెలిపారు. పట్టణంలో అనుమతులు లేకుండా బడాబాబులు, అధికార పార్టీ నాయకులు నిర్మాణాలు చేస్తున్న మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని, పేదలు చిన్నపాటి నిర్మాణాలు చేసుకుంటే అత్యుత్సాహం ప్రదర్శించే మున్సిపల్ అధికారులు అధికారులకు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా కనిపించడం లేదని ప్రశ్నించారు. గతంలో సదరు భవన నిర్మాణం జరుగుతున్నప్పుడు అనుమతులు లేవని పనులు నిలుపుదల చేశారని, మరలా ఇప్పుడు నిర్మాణం చేపడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, వంగా రవిశంకర్, తాటిపాముల హరికృష్ణ, జర్పుల కల్యాణ్‌లు పాల్గొన్నారు.

# అప్రెంటిసిషిప్ కోసం దరఖాస్తుల గడువు పొడిగింపు

కొత్తగూడెం, జూన్ 27 - (ప్రభాతవార్త):



ఐటీఐ అప్రెంటీస్‌షిప్ కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే గడువు జూలై 8వ తేదీ వరకు పొడిగించినట్లు జీఎం హెచ్ఆర్డీ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిద్వారా అభ్యర్థులు సింగరేణి వెబ్ పోర్టల్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని, ఈ నెల 28వ తేదీతో గడువు ముగియనుండగా, వచ్చేనెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుటకై దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం (ప్రభాతవార్త): 2023-24 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో, ఏఎన్ఎం పోస్టుల కోసం ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి గిరిజన మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు పదవ తరగతిలేదా ఇంటర్మీడియట్ పాసై ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో 18 నెలల ఏఎన్ఎం శిక్షణ పొందిన వారై ఉండాలని, లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, అర్హత పరీక్షల్లో మెరిట్ మార్కులు, టీడబ్ల్యూడి విద్యాసంస్థల్లో పనిచేసిన అనుభవానికి వెయిటేజ్ ద్వారా ఎంపిక చేయబడును. గిరిజన విద్యా సంవత్సరంలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి 20 శాతం ఇవ్వబడునని, ఒక సంవత్సరానికి ఐదు శాతం చొప్పున గరిష్టంగా నాలుగు సంవత్సరాలకు వెయిటేజ్ ఇవ్వబడునని, అభ్యర్థి యొక్క వయసు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు కలిగి ఉండాలని, నెలకు రూ.22,750 ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం చెల్లించబడుతుందని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థుల తమ దరఖాస్తును అవసరమైన అన్ని పత్రాలతో ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా జూలై 3 నుండి జూలై 13 లోపు సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం ఉదయం 10:30 నుండి సాయంత్రం గంటల వరకు 7660002032,7981444394 నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

# మాదక ద్రవ్యల నిర్మూలననే లక్ష్యంగా పనిచేయాల్సి అవసరం ఉంది

## -జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త): మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మాదక ద్రవ్య ఉత్పత్తి, రవాణా, తీసుకోవడం వలన ఎన్నో నష్టాలు, వాటికి బానిసలుగా మారి ఎలాంటి అసాంఘిక పనులు చేయడానికి వెనుకాడరని, యువత తప్పుద్రోవ పడుతున్నారని, కనుక ఈ మాదక ద్రవ్య నిర్మూలనను చేయాల్సిన అవసరం ఉందని జడ్జి ప్రసంగించారు. బార్ వైస్ ప్రెసిడెంట్ ఎం.తరుణి, పడిసిరి శ్రీనివాసరావు, కాపుల ప్రకాష్‌రావు, డి.సంధ్య, పీ.ప్రవీణ్‌కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలి: పిడిఎస్‌యూ

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని, సీట్ల భర్తీ ప్రక్రియలో ఆన్లైన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని బిసి డిడి జ్యోతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు లేరనే కారణంతో పాఠశాలలను మూసి వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఉన్నా హాస్టల్ సౌకర్యాన్ని ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఆన్లైన్ విధానంలో సీట్ల భర్తీ వలన అనేక మంది విద్యార్థులు వివిధ కాలేజీల్లో అడ్మిషన్లు పొందినా హాస్టల్ సౌకర్యం వస్తుందో రాదో తెలియక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కాబట్టి వెంటనే ఆన్లైన్ విధానాన్ని ఉపసంహరించి, అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌కు పక్క బిల్డింగ్ కట్టించాలన్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. హాస్టల్లో నాణ్యత ప్రమాణాలను పాటించి విద్యార్థులకు నాణ్యమైన హాస్టల్ వసతిని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్ మణికంఠ, రవి, కృష్ణ, ఆర్కే గోపి తదితరులు పాల్గొన్నారు.




# ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**మణుగూరు ఏరియా సీఐటీయూ**

**బ్రాంచి కార్యదర్శి బి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*

సింగరేణి సంస్థ యాజమాన్యం వెంటనే ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి బి.వెంకటరత్నం అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీఐటీయూ



కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్‌కు సర్క్యులర్ జారీ చేసి వెంటనే కౌన్సిలింగ్ వాయిదా వేయడం దారుణమన్నారు. ఏ కారణం చేత కౌన్సిలింగ్ వాయిదా వేశారో వెంటనే తెలపాలన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం పునరాలోచన చేసి మానవత్వంలో ఆలోచించి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రాంమూర్తి, విల్సన్, రాజు, శంకర్, మల్లయ్య, నర్సింహారెడ్డి, బిక్షపతి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో చేయూతనిచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

*మణుగూరు రూరల్,జూన్ 27 ప్రభాతవార్త:*



మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు చెరుకు సుధా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఏరియా ఆసుపత్రి చేరుకొని నాయకురాలు సుధాను పరామర్శించారు. అనంతరం రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఎటువంటి ఆపద వచ్చిన ప్రభుత్వ విప్ రేగా,బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్,వట్టం రాంబాబు,ఎక్స్‌లెంట్ యూసఫ్ షరీఫ్,రమేష్,శ్రీనివాసరావు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన కాంట్రాక్ట్ కార్మికులు డిస్పోజబుల్ గ్లాస్‌లా..

**-కార్మికుల ఆకలి కేకలు యాజమాన్యానికి వినిపించడం లేదా**

**-సామాజిక కార్యకర్త,ప్రముఖ లాయర్ కర్నే రవి**

*మణుగూరు రూరల్,జూన్ 27 ప్రభాతవార్త:*

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా జెన్కో యాజమాన్యం డిస్ పో గ్లాస్‌లా వ్యవహరిస్తున్నారని ఇది సరి అయిన పద్ధతి కాదని సామాజిక కార్యకర్త,ప్రముఖ లాయర్ కర్నే రవి అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికుల ఆకలి కేకలు భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యానికి వినిపించడం లేదన్నారు. గత 27 రోజులుగా కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని,శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని సమ్మె చేస్తుంటే జెన్కో యాజమాన్యం మాత్రం సంస్థకు కాంట్రాక్టు కార్మికులకు ఏ సంబంధంలేదని చెప్పడం దారుణమన్నారు. పవర్ ప్లాంట్ అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో ఖమ్మం జిల్లా లేబర్ ఆఫీసర్‌తో మాట్లాడి మరో మారు అధికారులను చర్చలకు పిలవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ జిల్లా నాయకులు ఆర్.మధుసూధన్‌రెడ్డి,కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ బీజేపీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*

మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామంలో మండల బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఇంటింటికీ డోర్ స్టిక్కర్లు, కరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుంజా రామకృష్ణ, కారం రమేష్, కిషోర్‌బాబు, మంగపాటి మురళీమోహన్‌రాజు, దాట్ల రామకృష్ణంరాజు, నాగశేషు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌బిఐ పోటీపరీక్షల్లో ప్రతిభచాటిన ప్రభుత్వపాఠశాల విద్యార్థులు

*పినపాక,జూన్27,ప్రభాతవార్త.*



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం నిర్వహించిన పోటీ పరీక్షలో ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి ద్వితీయ స్థానం సాధించారు.పాఠశాలలో పదవతరగతి చదువుతున్న బి నాగబాబు,బి సాత్విక డివిజన్ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఎం వెంకటేశ్వరరావు అభినందించి వారికి మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,ఏడూళ్ళబయ్యారం భారతీయ స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ ప్రజా చైతన్యయాత్ర

*అశ్వాపురం,జూన్27,ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి మంగళవారం స్థానిక పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,సీనాయర్ నాయకులు గాదె కేశవరెడ్డితో కలసి మండలంలో ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు.ప్రజాచైతన్య యాత్రలో భాగంగా పాములపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వరంగల్ డిక్లరేషన్ మరియు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కరదీపికలను పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## టీడీపీ నాయకుల అరెస్టు అన్యాయం

**- పినపాక నియోజకవర్గ టీడీపీ నేత వట్టం నారాయణదొర**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



అన్యాయంగా తెలుగుదేశం పార్టీ నాయకులను అశ్వాపురం పోలీసులు అరెస్టు చేశారని, వారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పినపాక నియోజకవర్గ టీడీపీ నేత వట్టం నారాయణదొర అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. అప్పటి టీఆర్ఎస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్యపై మరో టీఆర్ఎస్ వర్గంకు సంబంధించిన నాయకులు ప్రోత్సాహంతో జరిగిన దాడిపై పరస్పర ఆరోపణలు అందరికి తెలిసిందే అన్నారు. ఈ వివాదంలో ఎలాంటి సంబంధం లేని టీడీపీ మండల అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్‌రావు, రమేష్‌లపై కేసులు పెట్టారన్నారు. ఇటీవల రమేష్‌ను అరెస్టు చేసి తుళ్లూరి ప్రకాష్‌రావును అరెస్టు చేయడం కోసం పలు రకాలుగా వేధించడం ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనమన్నారు. వాస్తవాలను పరిశీలించుకుండా, తెలుసుకోకుండా కేసులు పెట్టడం దారుణమైన చర్య అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చివరి ఘడియలు పడ్డాయని, ఇలాంటి దుష్ట చర్యలు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## దోమల మందు పిచికారి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది మండంలోని పగిడేరు గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామంలో దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడు వాపు తదితర వ్యాదులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఇళ్ల యందు దోమల మందు పిచికారి చేయించుకోవాలని సూచించారు. రాంప్రసాద్, ఉమేష్, కౌసల్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రక్తదానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:*



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో నందు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 20 మంది ఆర్టీసీ కార్మికులు రక్తదానం చేయగా వారందరికి క్లబ్ ఆద్వర్యంలో పండ్లు, పండ్ల రసాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీసీ డిపో మేనేజర్ టి.స్వామి, లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరా హుస్సేన్, ట్రెజరర్ ఎ.నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, కె.చంద్రమోహన్, గురు మూర్తి, వాజీద్, బి.శ్రీనివాస్, సత్యప్రకాష్, డాక్టర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిజేపీ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దేశం డెబ్బై ఏళ్ల కాలంలో అదోగతి పాలైందని, తొమ్మిదేళ్లలో అనేక రంగాలలో అభివృద్ధి చేసి ప్రపంచ దేశాలలో భారతదేశం వైపు చూసే విధంగా చేసిన ఘనత ప్రధాని మోదీదని వివరించారు. అదే పనిగా బీజేపీని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టుకున్న కుటుంబ పార్టీలకు కాలం సమాధానం చెబుతుందని వివరించారు. శరవేగంగా జాతీయ రహదారులు, నిర్మించి దేశ ప్రగతికి పాటు పడుతున్న బీజేపీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టడం కోసం సిద్దంగా ఉన్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రామచందర్‌నాయక్, బీజేఎం మాజీ నాయకులు మురళికృష్ణ, శివమ్, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి




మహబూబాబాద్, జూన్27, ప్రభాతవార్త జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవెందర్ డిమాండ్ చేశారు. మంగళవారం బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు పాఠశాలలో సరిపడ గదుల్లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాల న్నారు. చాలీచాలని నిధులతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆశ్రమ పాఠశాల గదులను రోజూవారిగా శుభ్రపరుచాలని, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోదర, చరణ్‌తేజ్, ప్రవీణ్, మనోహర, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సంధ్యపై పెట్టిన కేసును ఎత్తివేయాలి

గార్ల, జూన్27 ప్రభాతవార్త: ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వనర్ సంధ్య, మరో156మందిపై పెట్టిన ఉపా కేసును వెంటనే ఎత్తివేయాలని పిఒడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఎం.సైదక్క డిమాండ్ చేశారు. ఉపకేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు మద్దివంచ గ్రామంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన సంధ్య మహిళా హక్కుల, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న ఆమె అక్రమంగా కేసు పెట్టడం కెసిఆర్ నిరంకుశత్వానికి నిదర్శమన్నారు. మహిళా హక్కుల కోసన నలభైయేండ్ల పైగా అవిశ్రాంతంగా పోరాడు తుందని తక్షణం అక్రమంగా బనాయించిన కేసును తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుషిని బాబురావు, గొని భద్రయ్య, గొని మల్లేశం, శ్రీరాములు, మల్లికాంబ, పిచ్చమ్మ, మునగాల మహేష్, వెంకన్న, శ్రీరాములు, చంద్రయ్య, పుల్లన్న, తదితరులున్నారు.

## వర్గీకరణ చట్టబద్ధత సాధనకోసం యుద్దానికి సిద్ధంకావాలి

గార్ల, జూన్27 ప్రభాతవార్త: ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకోసం అంతిమ యుద్దానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు గిన్నారపు మురళి తారకరామారావ పిలుపునిచ్చారు. చట్టబద్ధత సాధనకోసం గత29యేండ్లుగా మాదిగలు రాజీలేని పోరాటాలు చారిత్రాత్మకమైందని అన్నారు. ఎస్సికులాల జాబితాలో అన్ని కులాలకు న్యాయం జరిగేలా పార్లమెంటులో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయుటకు ఈనెల30న వరకాల పట్టణంలో జిల్లాస్థాయి మహసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మండల కేంద్రంలో మరుగు దొడ్లు నిర్మించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లిలో మరుగుదొడ్లు నిర్మించాలని సీపీఐ మండల కమిటీ ఎంపీడీఓ వీరబాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రతీ శనివారం టేకులపల్లిలో వారాంతపు సంత జరుగుతుందని, సంతకు మండలంలోని 36 గ్రామ పంచాయతీల ప్రజలు నిత్యం అవసరాల కోసం సంతకు వస్తారని, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఏమాత్రం మరుగుదొడ్ల సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం రద్దీగా ఉండే బోడు ఎక్స్ రోడ్ సెంటర్, బస్టాండ్ సెంటర్ ప్రాంతంలో ప్రయాణికులకు నిత్యవసర సరకుల కోసం వచ్చే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వం, అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజల అవసరాల నిమిత్తం మరుగుదొడ్లు ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ మండల సమితి పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్, మండల నాయకులు గుగులోత్ శ్రీను, అయిత శ్రీరాములు, నరేష్, సతీష్, నరేందర్,బుజ్జి పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం అందరి బాధ్యత



టేకులపల్లి, ప్రభాతవార్త: క్షయ వ్యాధిని అంతం చేయాడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి సమాజంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ గోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక సులానగర్ వైద్యాధికారి డాక్టర్ దినేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో క్షయ వ్యాధికి మందులు వాడుతున్న వారి ఇండ్లకు వెళ్లి వారు వాడుతున్న మందుల విధానాన్ని వాళ్లకు అందుతున్న సహాయ సహకారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు క్షయవ్యాధి పై అవగాహన కల్పించి 2025 కల్లా అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు ధరణి, క్షయవ్యాధి ఇల్లందు డివిజన్ సూపర్ వైజర్ శంకర్, సర్వన్, నాగుబండి వెంకటేశ్వర్లు, స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మండలం, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు మంగళవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగరాజశేఖర్, ఎంఈవో పిల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన కొత్తపూసపల్లి గ్రామస్తులు



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జాన్ ఆనంద్‌ను మంగళవారం కొత్తపూసపల్లి గ్రామస్తులు జీఎం కార్యాలయంలో సన్మానించారు. శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మారేపల్లి కుమారస్వామి, అమ్మ కొమరయ్య, సకినాల రాజేశ్వరరావు, మేకల శంకర్‌రావు, జంగిలి మల్లేష్, గంగుల మధన్‌శంకర్, గాదె నాగరాజు, కంకల మల్లేష్, మొలుగు నరేష్, చెలిమాల రాయమల్లు, సోమరాజు, మాదాసు మల్లేష్, జె.రవీందర్‌లు పాల్గొన్నారు.




## స్వచ్ఛత పక్షోత్సవంపై వ్యాసరచన పోటీలు



ఇల్లెందు, ప్రభాతవార్త : కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలతో సింగరేణిలో నిర్వహిస్తున్న చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ ఉద్యమం చేపడదాం అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా సింగరేణి పాఠశాల విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు విద్యార్థులకు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి, స్వచ్ఛభారత్ ఒక గొప్ప కార్యక్రమని, స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత, పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందని, మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నట్లైతే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని, ప్రతి ఒక్కరూ విధిగా తమ గృహాలను, చుట్టు ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, బి.వీరన్న, ఎ.శ్రీనివాస్‌రావు, జి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఏక మొత్తం నగదు మంజూరీకి ముఖాముఖి నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ కింద ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు సాక్షుల సమక్షంలో జీఎం కార్యాలయం నందు కారుణ్య నియామకాల బదులు ఇచ్చేటటువంటి లమ్‌సమ్ ఎమౌంట్ (ఏక మొత్తం నగదు) ముఖాముఖిని మంగళవారం నిర్వహించారు. ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ సంబంధిత ఉద్యోగులు ఏక మొత్తం నగదు స్వీకరించడానికి అంగీకరించారని, తదుపరి చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.రామచంద్ర, గని మేనేజర్ పూర్ణచందర్, డీవైపీఎం పర్సనల్ జి.శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ జి.రవి పాల్గొన్నారు.

## పండరిపూర్ సభకు హాజరైన ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లెందు, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహారాష్ట్ర పర్యటనలో భాగంగా పండరిపూర్‌లో ఏర్పాటు చేసిన సభకు ఇల్లెందు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్‌లు హాజరయ్యారు. వారితో పాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభతో పాటు పండరిపురం దేవాలయానికి వెళ్లి ముఖ్యమంత్రితో పాటు దర్శనం చేసుకున్నారు.

## మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో దోమల మందు స్ప్రే



దమ్మపేట, జూన్ 27 (ప్రభాతవార్త):
మండలంలోని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం దోమల మంచు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్లపెంట, కొడిసగట్టు, బాల్లిగట్టు గ్రామాల్లోని దాదాపు 266 గృహాల్లో లోపల, బయట దోమల నివారణ మందును స్ప్రే చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ దివాకర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. గృహ సముదాయాల్లో మురికి నీటి



నిల్వలు లేకుండా చూడాలని, దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సబ్యూనిట్ అధికారి ఎ వెంకటేశ్వరరావు, సిహెచ్ఓ కోటేశ్వరమ్మ, హెచ్ఇఒ సత్యనారాయణ, హెచఎస్ బషీరుద్దీన్, ఎంటిఎస్ విజయరెడ్డి, హెచ్ఎ ఆర్యా, ఎఎన్ఎం లక్ష్మమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ.600 పెంచాలి

దమ్మపేట, జూన్ 27 (ప్రభాతవార్త):




వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ.600లకు పెంచాలని సమగ్ర చట్టం చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. ఎఐపికెఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం దమ్మపేటలో ప్రదర్శన నిర్వహించి అనంతరం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగడంతో వ్యవసాయ కార్మికులకు రోజు రోజుకు ఉపాధి తగ్గిపోతుందన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు లేవని, ఒక గుర్తింపు లేదని అన్నారు. కావున పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ.600 పెంచాలని అదే విధంగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని, 50సంవత్సరాలు దాటిన కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి జీవన భృతి ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్‌బెడ్‌రూమ్ గృహాల నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని, కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, మడివి శ్రీను, వెంకటేష్, నారాయణ, గంగరాజు, చెన్నమ్మ, యాదమ్మ, యశోద, బాలాజీ, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీపై ప్రచారం



దమ్మపేట, జూన్ 27 (ప్రభాతవార్త):
రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌పై మంగళవారం మండల పరిధిలోని మొండివర్రె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎల్‌డిఎంఆర్‌సి ఇంచార్జి ఏనుగల అర్జున్, టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి హాజరై క్విజ్ కాంపిటేషన్ యొక్క వివరాలను తెలియపర్చారు. ఈ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యూత్ అంతా పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు. అదే విధంగా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, షకూర్, కూకలకుంట నాగబాబు, చింతలచెరువు వెంకట్, చిలుక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు ఎఐపికెఎస్ ధర్నా



అశ్వారావుపేట రూరల్, జూన్ 27 (ప్రభాతవార్త):
వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తుంగా వారిలో 14కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారన్నారు. సేద్యం ప్రారంభం నుండి విత్తనాలు విత్తడం, నాట్లు వేయడం, కలుపులు తీయడం, నీళ్ళు పెట్టడం, సస్య రక్షణ, పంటల సేకరణ, కోతలు తదితర పనులు చేస్తూ చాలీ చాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. కావున పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రూ.600 పెంచాలని అదే విధంగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని, 50సంవత్సరాలు దాటిన కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి జీవన భృతి రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఎల్‌డిసికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, కారం వెంకటేష్, బాడిస లక్ష్మణ్, పూనెం శారద తదితరులు పాల్గొన్నారు.

## గిరివికాస్ గిరిజన రైతులకు వరం



అశ్వారావుపేట రూరల్, జూన్ 27 (ప్రభాతవార్త):
భద్రాచలం ఐటిడిఎ ద్వారా ఏజెన్సీలో పేద గిరిజనులకు అందిస్తున్న గిరివికాస్ పథకం రైతులకు వరమని జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో అల్లం సీతామహాలక్ష్మి, కుమారిల పొలంలో గిరివికాస్ ద్వారా నిర్మించిన బోర్‌వెల్‌ను జెడ్పీటిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాగుకు అవసరమైన నీరు అందడం వలన గిరిజన రైతులు వ్యవసాయం మంచిగా చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, నిరుపేద గిరిజన రైతులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## దేవుడి మాన్యం బహిరంగ వేలం

దమ్మపేట ఏజెన్సీ, జూన్ 27, (ప్రభాతవార్త):
దమ్మపేటలోని పురాతన దేవాలయాలైన శ్రీ విశ్వేశ్వరస్వామి, సంతాన వేణుగోపాల స్వామి భూములనుబహిరంగ వేలం ద్వారా వేలం వేయడం జరుగుతుందని దేవాలయాల కమిటీ చైర్మన్లు పత్రికా విలేకరులకు తెలిపారు. విశ్వేశ్వరస్వామి దేవాలయం భూమి 12.10 కుంటల పట్టా భూమిని జూలైన 4న మధ్యాహ్నం 12.30 ని॥ సంతాన వేణుగోపాలస్వామి భూమి 11.08 కుంటల భూమిని అదే తేదీ ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం వేయడం జరుగుతుందని కమిటీ వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వేలం పాటలో పాల్గొనే సాగుదారులు జీసీసీ బ్యాంక్‌లో డీడీ తీసుకోవాలని తెలిపారు. ఈ టెండర్ ఫామ్‌ను ఈనెల 26 నుండి 29 వరకు దేవస్థానం కౌంటర్ నందు విక్రయించబడుతాయని తెలిపారు. సాగుదారులు బహిరంగ వేలంపాటలో పాల్గొనాలని వారు కోరారు.

## పాయం సూరిబాబుకు తాటి ఆర్థిక సాయం



దమ్మపేట ఏజెన్సీ, జూన్ 27, (ప్రభాతవార్త):
లివర్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న దమ్మపేట మండలం, లింగాలపల్లి గ్రామానికి చెందిన పాయం చిట్టిబాబును పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, వాడె తిరుపతిరావు, చేప చెల్లారావు, ఊకె బుబిబాబు, రామచంద్రం, పానుగంటి రాంబాబు, రాంబాబు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో త్రాగునీటి పైపులైన్‌కు మరమ్మత్తులు

కామేపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీలో త్రాగునీటి పైపులైన్లకు మంగళవారం మరమ్మత్తు పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మాట్లాడుతూ.... మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను పునరుద్దరిస్తామన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.

## పోడు భూములపై ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇవ్వాలి



కామేపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త):
ప్రభుత్వం పోడు భూముల సమస్యపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలను ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం గుండా బిక్షమారెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఎం కామేపల్లి మండల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా రైతులకు రైతుబంధును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు రూ.లక్ష కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నాగేశ్వరరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరి వెదజల్లు పద్ధతితో సాగు...బాగు

క్షేత్రస్థాయిలో రైతులకు ఏవో తారాదేవి అవగాహన



కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త: రైతులు వరి వెదజల్లు పద్ధతితో సాగును చేపట్టడం ప్రయోజనకరంగా ఉంటుందని ఏవో బి.తారాదేవి అన్నారు.కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో రైతుల పొలాల్లో నేరుగా వరి వెదజల్లు సాగు విధానంపై రైతులకు మంగళవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పరిచారు.

**– దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగు విధానంలో ముఖ్య సూచనలు....**

తొలకరి వర్షాలతో మొలకెత్తిన గత సీజన్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలని, సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12కిలోల విత్తనం చల్లుకోవాలని, విత్తిన 48గంటలలోపు పెండి మిథాలిన్ 1.2లీటర్ల కలువు మందును 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని,సాధారణంగావానకాలం వర్షాలు వరి పంటకు సరిపోతాయిని కానీ వారం రోజులు కన్నా ఎక్కువ పెట్టి ఎంటే నీటి తడుగులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.పిలక దశ నుంచి పొట్ట దశ వరకు ఒక ఇంచు పూర్తి గింజ గట్టి పడే వరకు రెండు ఇంచుల నీరు నిలువబెట్టాలన్నారు.

**– ఈ విధానం వల్ల ప్రయోజనాలు....**

వానాకాలం వర్షాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో వరిని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, నారుమడి పెంచే ఖర్చు లేదని,నాటు వేయవలసిన అవసరం లేదని, విత్తనాలను సగానికి సగం తగ్గించవచ్చు, తద్వారా ఎకరాలకు 7వేల వరకు ఆదా అవుతుందని, నేరుగా విత్తుకున్నప్పుడు వరి వారం నుంచి 10రోజులు ముందుగా కోతకు వస్తుందని, నీటిని 25 నుంచి 30 చేసుకోవచ్చని, ఈ పద్ధతి కాల్వలు, చెరువులు కింద సాగును అత్యంత అనుకూలంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో పి.వేదిత ఆత్మకమిటీ డైరెక్టర్ ముత్తబోయిన రామ్మూర్తి, రైతులు అమిరిబోయిన గురవయ్య, అమిరబోయిన మల్లేశ్వరి, రాయల రామకోటి, పొంగంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బండిపాడులో బీఆర్ఎస్‌కు రాజీనామా



కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త: కామేపల్లి మండలం బండిపాడులో బీఆర్ఎస్‌కు పలువురు రాజీనామా చేశారు.రాజీనామా చేసిన వారు పొంగులేటి శ్రీనన్న, కోరం కనకయ్య బాటలో నడుస్తామని స్పష్టం చేశారు.డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీగా రాజీనామాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం రుక్కితండా గ్రామ పంచాయితీ పరిధిలోని బండిపాడు గ్రామం నుండి దాదాపు 20కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ..... మిగులు బడ్జెట్ రూ.16వేలు ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షల అప్పుల రాష్ట్రంగా చేసి ప్రతి వ్యక్తి పై రూ.లక్ష భారం వేసిన కేసీఆర్‌ను ఏది ఏమైనా గద్దె దింపాలనే సంకల్పంతో తెలంగాణలోని ప్రతి విద్యార్థి,ఉద్యోగి, మేధావి, రైతులు, కార్మికులు, కర్షకులు సిద్ధమయ్యారని ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనన్నను తడిగుడ్డతో గొంతు కోసి నమ్మకద్రోహం చేసినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని తెలిపారు. శ్రీనన్న బీఆర్ఎస్ కు ఏదైతే సవాలే విసిరారో దానికి భయపడిన అధికార పార్టీ నాయకులు శ్రీనన్న వెంట తిరుగుతున్న నాయకుల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, వారి ఆటలు కేవలం ఇంకా 3నెలలు మాత్రమే సాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బానోత్ నర్సింహనాయక్, శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, బండి ఎల్లయ్య, లక్ష్మీ నర్సు, పాటిబండ్ల ప్రసాద్, బి.నాగేంద్రబాబు, మాజీ ఉప సర్పంచ్ జాటోతు రామా, గుగులోతు లాల్‌సింగ్, బాసు, సక్రు రామారావు, బానోతు సక్రు, సతీష్, గుగులోతు లచ్చిరాం, మాజీ వార్డు మెంబర్ పద్మ, వంతులు కె.నర్సింహారావు, బొల్లు కృష్ణ, టి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 27 సింగరేణి మండలం చీమలపాడు సిలిండర్ పేలుడు సంఘటనలో గాయపడిన అంగోతు రవికుమార్‌కు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. వెంకటియాతండాకు చెందిన రవికుమార్‌కు ఈ ఘటనలో ఒక కాలు కోల్పోయి మరోకాలుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించి ఇంటివద్దే చికత్స పొందుతున్నాడు. యుపిఎస్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దశరధరామయ్య ఆధ్వర్యంలో కుటుంబానికి మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మోనియా, సరోజిని, రాజేశ్వరీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నాలుగు నెలలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి- దొంతి

నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త



వచ్చే నాలుగు నెలలు పార్టీ కోసం కష్టపడి చేయాలని మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చంద్రుగొండ, గొల్లపల్లి, బంజారుపల్లి గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఆటపాటలతో ప్రజలు దొంతికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ గిరిజనులకు పోడు కట్టుకోవడానికి ఐదు లక్షల సాయం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు గిట్టుబాటు ధర, ఆడపడుచులకు రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఉపాధి హామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం, భూమి ఉన్న రైతుతో పాటు కౌలు, రైతుకు సంవత్సరానికి 15వేలు, ప్రతి ఎకరాకు సాగునీరు, ధరణి పోర్టర్ రద్దుచేసి, సరికొత్త రెవిన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం అని సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ దొంతి మాధవరెడ్డి పాదయాత్రను కొనసాగిస్తూ గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి బక్కి కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త: కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలు చేస్తూ వర్షకాలంలో దోమకాటు వలన వచ్చే వ్యాధులు డెంగ్యూ, మలేరియా పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎఎన్ఎం రమణమ్మ మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు ఇంటిచుట్టూ మురికి గుంటలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా ఉంచుకోవాలన్నారు. వారానికి రెండుసార్లు గాబులు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రవికుమార్, ఆశా కార్యకర్తలు పుష్ప, సామ్రాజ్యం, కళావతి తదితరులు పాల్గొన్నారు.




## బహుమతులు గెల్చుకున్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 27 రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కారేపల్లి ఎస్‌బిఐ మేనేజర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థుల టీం ప్రథమ స్థానం పొందగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాదించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే క్రమంలో ఈ పోటీలన నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం గెల్చుకోగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తేజస్వీని చక్రధర్‌లు ద్వితీయ స్థానం సాదించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ అవేర్‌నెస్‌లో బాగంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులలో పోటీతత్వం అలవర్చటంతోపాటు వివిధ పోటీ పరీక్షలకు సన్నాహం చేసే క్రమంలో ఇది ఉపయోగపడుతుందన్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 27



సింగరేణి మండలంలోని ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు ట్యాబ్‌లను మండల విద్యాశాఖాదికారి జయరాజు ప్రదానోపాధ్యాయులకు అందజేసారు మండలంలోని 62 ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా 59 ప్రభుత్వ పాఠశాలలకు టాబ్‌లు పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించే పరీక్షలకు సంబందించిన మార్కులను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలకు సంబందించిన సమాచారాన్ని టాబ్‌లలో పొందుపరచటంతోపాటు ఇతర వివరాలను తెలపాల్సి ఉంటుందన్నారు.

## విద్యార్థులకు ప్రయోగాత్మకపూర్వకమైన బోధన

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 27



గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు వాయిస్ ఫర్ ఛేంజ్ కార్యక్రమాన్ని మంగళవారం గురుకుల పాఠశాలలో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మార్కొండేయులు మాట్లాడుతూ పాటవాలలో చదివే 8,9 తరగతుల విద్యార్థులకు ఈ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. పది రోజుల పాటు అనేక అంశాలపై కౌన్సిలర్లు విద్యార్థులకు ప్రయోగాత్మక పూర్వకమైన బోదన జరుగుతుందన్నారు. వాయిస్ ఫర్ ఛేంజ్ కోఆర్డినేటర్ భాను మాట్లాడుతూ గాంధీనగరం, తిరుమలాయపాలెం పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు ఈనెల 21 నుండి 30 వరకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో శశాంక, చరణ్, అరవింద్,శివ, వైస్ ప్రిన్సిపాల చింతా రామనాధం, ఉపాధ్యాయులు సురేంద్ర, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్



*కురవి, జూన్27, ప్రభాతవార్త*

వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ అని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌డి ఖాజా అన్నారు. మంగళవారం హెలెన్ కెల్లర్ 142వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అ సంఘం మండల అధ్యక్షులు రడం గౌరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల అభివృద్ధికై నిరంతరం పాటుపడుతూ అనునిత్యం పోరాటాల్లో నిర్వహించిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం వికలాంగులందరు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మల్లిఖార్జున్, రడం సారయ్య, వీరన్న, రామడుగు జనార్ధనచారి, మోహన్‌రావు, బండారి రాంబాబు, ఎం.సీతయ్య, ఉమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం



*కురవి, జూన్27, ప్రభాతవార్త*

మండలంలోని లింగ్యాతండాలో ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.10లక్షల సిసిరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాయకత్వంలో తండాల్లో సిసిరోడ్ల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఏ తండాకెళ్లినా తారురోడ్డుతో దర్శినమిస్తున్నాయని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేకే పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్, సర్పంచ్ బాదావత్ రవి, నాయకులు రామకృష్ణ, వెంకన్న, రపేల, పార్టీ అధ్యక్షుడు బాదావత్ లక్ష్మణ్, బానోత్ యుగేందర్, పండరి, జగిత్య, హరినాయక్, స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో శాకంబరి ఉత్సవాలు

*కురవి, జూన్27, ప్రభాతవార్త*



ఆషాడమాసం శాకంబరి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని, స్వామివారిని కూరగాయాలతో శాకంబరి రూపంలో అలంకరించారు. ప్రతియేటా నిర్వహించే ఈ శాకంబరి ఉత్సవాల్లో ఆలయ అర్చక కుటుంబాలు అమ్మవారిని వివిధ రకాల కూరగాయాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి నిర్మల, తాటికోండ రేణుక, పెనుగొండ రజిత, పెనుగొండ ఉమాదేవి, పలువురు మహిళలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారుల వేదింపుల నుండి రక్షించాలి

*డోర్నకల్, జూన్27, ప్రభాతవార్త*

తమ భూమిని ఆక్రమించి వేదిస్తున్న బాలాజి నుండి తమను రక్షించాలని మాన్యతండాకు చెందిన వాంకుడోతు ధర్మ, అతని కుమారుడు రమేష్‌లు కోరారు. మంగళవారం మాట్లాడు తూ.. తాము ఊర్లో లేని సమయంలో తమ భూమిలో రాళ్లు నాటి కంచ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లి చిన్నతనంలోనే మరణించడంతో తండ్రి తాగుడుకు బానిసై భూమిని పట్టించుకోలేదని ఇదే అదునుగా భావించిన తన బాబాయి భూమిని ఆక్రమించుకున్నారని తెలిపారు. గతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా వారు అభిప్రాయం చెప్పక ముందే బాలాజీ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

## మునిగిపోయే నావ కాంగ్రెస్ పార్టీ: పొంగులేటి



*కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ లాంటిదని బిజేపి నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఆ పార్టీ నాయకులతో కలిసి బూత్ స్థాయి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయం కాంగ్రెస్ పార్టీలో మొదలైందన్నారు. కర్ణాటకలో గెలుపు కేవలం అన్ని పార్టీలు కలిసి పోరాడినప్పటికీ బిజేపి ఓటింగ్ శాతం తగ్గలేదని, బిజేపి ఓటమి చెందినట్లు కాదన్నారు. బిజేపికి కుటుంబ పాలన లేదని, మోడి పాలనను ప్రపంచ దేశాలే ప్రశంసిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజేపి పార్టీ అధికారం చేపట్టబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



*తల్లాడ, జూన్ 27, ప్రభాతవార్త*

భారత రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో తల్లాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లాడ, ఏన్కూరు మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం తల్లాడ ఎస్‌ఐబి మేనేజర్ షేక్ ఇబ్రహీం నేతృత్వంలో ఆర్థిక సాహిత్య కార్యక్రమాలు (ఆర్థిక అక్షరాస్యత)పై క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జులై 4వ తేదీన ఖమ్మంలో జిల్లా స్థాయి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి జట్పిహెచ్‌ఎస్ కుర్నవల్లి పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకోగా వీరికి రూ. 5 వేలు, రెండవ స్థానం జట్పిహెచ్‌ఎస్ తల్లాడ విద్యార్థులు కైవసం చేసుకోగా రూ. 4 వేలు, తృతీయ స్థానం జట్పిహెచ్‌ఎస్ ఏన్కూరు విద్యార్థులు కైవసం చేసుకోగా వీరికి రూ. 3 వేలు మేనేజర్ షేక్ ఇబ్రహీం చేతుల మీదుగా అందజేశారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. సెంటర్ నిర్వాహకులు జట్పిహెచ్‌ఎస్ పాఠశాల హెచ్‌ఎం, ఇన్స్విలేటర్‌గా సుమన్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంపుదల

*తల్లాడ, జూన్ 27, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణ, మండల పరిధిలోని రైస్ మిల్లులలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజుల నుంచి సమ్మె చేస్తున్న నేపథ్యంలో కూలి రేట్ల ఒప్పందంపై మంగళవారం హమాలీ ప్రతినిధులకు, రైస్ మిల్లుల యాజమాన్యం మధ్య రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పందం గురించి చర్చలు జరిగాయి. ప్రస్తుతం ఉన్న కూలి రేట్లపై అదనంగా 12 శాతానికి పెంచినట్లు ఐఎఫ్‌టియూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ తెలిపారు. పెంచిన వేతనాలను తక్షణమే అందించాలని యాజమాన్య ప్రతినిధులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు జవ్వాజి పెద్ద నగేష్, చిన్న నగేష్, బండారి నరసింహారావు, బొజ్జ నరసింహారావు, నంబూరి నవీన్, పసుమర్తి కాశయ్య, పసుమర్తి హరీష్, గుబ్బా బాబూరావు, హమాలీ ప్రతినిధులు ధనకొండ నరసింహారావు, చంద్రగిరి, రవి, చాపల నరేష్, జోనబోయిన హనుమంతరావు, తుటారి శ్రీను, దుగ్గిదేవర కృష్ణయ్య, ఏసు, అద్దంకి నాగులు తదితరులు పాల్గొన్నారు.




## మోసగించాడని ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు దీక్ష



*కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త*

కల్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన యువతి అదే కాలనీకి చెందిన ఉబ్బన నాగేంద్రబాబు అనే యువకుడి ఇంటి ముందు సోమవారం రాత్రి నుంచి నిరసన దీక్ష ప్రారంభించింది. నాగేంద్రబాబు హైద్రాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, యువతి హైద్రాబాద్‌లో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న నేపథ్యంలో వీరిద్దరూ ప్రేమించుకున్నారు. అయితే నాగేంద్రబాబు పెళ్ళికి నిరాకరించాడని కల్లూరులోని అంబేద్కర్ నగర్‌లో అతని ఇంటి ఎదుట దీక్ష ప్రారంభించింది.

## రోడ్డు భద్రతపై అవగాహన



*కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త*

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం మంగళవారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఘు ఆధ్వర్యంలో జరిగింది. రహదారులపై అకస్మాత్తుగా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదం బారిన పడిన వారిని అప్పటికప్పుడే రక్షించేందుకు ఆసుపత్రులకు తరలించాలని, ప్రాణ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ప్రాణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. కల్లూరులో పెట్రోల్ బంక్, రెస్టారెంట్ వారందరికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాణ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుల్లారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన చేసి అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడిచేస్తూ అరకొర వేతనం ఇస్తుందని, పెండింగ్ వేతనాలు, బిల్లులు, జీతాలు వెంటనే చెల్లించాలని, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించిన పక్షంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, బింగి వెంకటేశ్వం˘రావు, పిల్లి బుచ్చాలు, దామాల దయాకర్, సరస్వతి, సూరమ్మ, రాధమ్మ, సీతామహాలక్ష్మి, పార్వతి, నాగరాజు, తాటి వీరభద్రం, వెంకటేశ్వరరావు, పద్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవ్వాలి...

**- బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి.**

*తిమ్మాపూర్, జూన్ 27 ప్రభాతవార్త*

పోలింగ్ బూత్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యేలా పనులు చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరచారి పేర్కొన్నారు.పోలింగ్ బూత్ వారిగా పటిష్టపరిచే క్రమంలో భాగంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం మేరా బూత్ సబ్సే మజ్బూత్‌అనే కార్యక్రమంలో పాల్గోన్న సందర్బంగా టీవిలో ప్రసారమైన కార్యక్రమాన్ని మండలంలోని కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్బంగా మండల ఇన్‌చార్జిగా హజరైనభాస్కర్ మాట్లాడుతూ ప్రజలలో ఉండే సంబందాలతోనే పార్టీ అభివృద్ది జరుగుతుందని అన్నారు.జాతీయ,రాష్ట్ర పార్టీల సూచనలకు అనుగుణంగా బూత్ అద్యక్షులు వ్యవహరించి బూత్ స్దాయిలో విస్తరించాలని కోరారు.బూత్ కమీటి నాయకుల పనితీరుతోనే అధికారంలోకి వస్తామని అందుకే ప్రతి బూత్ కార్యకర్త శక్తి వంచనలేకుంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా ఈసీసభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య,ఉపాద్యక్షులు పబ్బ తిరుపతి,బోనాల వెంకటేశ్,వేల్పుల రవిందర్ యాదవ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,ఎల్కపల్లి స్వామీ,బోనాలమోహన్,చింతల సంపత్ రెడ్డి ,పాశం వెంకటయ్య తదితరులు పాల్గోన్నారు.

## వ్యక్తి అదృశ్యం

*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన చిట్యాల ఉపేందర్(27) అదృశ్యమైనట్లు మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు తెలిపారు. ఈనెల 19న ఇంటి నుంచి వెళ్లిన ఉపేందర్ ఇంత వరకు ఇంటికి రాలేదని, అ చూకీ తెలిసిన వారు సెల్: 9966198983, 9502481575లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు కోరారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి: సిఐ రాఘవేందర్



*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

ఈనెల 29న బక్రీద్ పండుగను ముస్లీంలు శాంతియుతంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ముస్లీం మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ గురువారం హిందువులకు తొలి ఏకాదశి, ముస్లీంలకు బక్రీద్ పర్వదినం కలిసి వచ్చినందున స్నేహపూర్వక వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. మతసామ రస్యం దెబ్బతీసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నర్సింహ్మారావు, ఎస్‌ఐలు కృష్ణయ్య, శ్రీనునాయక్, సైదిరెడ్డి, శివతేజ పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై కేసు నమోదు

*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మహిళను మోసగించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై మంగళవారం టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన భార్గవి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మంగళ, పాండునాయక్‌లు నమ్మించారు. యువతి నుంచి రూ.2లక్షల నగదు తీసుకున్నారు. డబ్బులు ఇచ్చి నాలుగు నెలలు గడిచినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో భార్గవి తనను మోసం చేశారని గ్రహించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారించిన పోలీసులు మంగళ, పాండునాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలి

*నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త*

నెక్కొండలోని ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 436, 32లలో గల భూములను రక్షించి పేదలకు పంచాలని నెకొనంకడ మండల ఆర్ఐ నరేందర్‌కు వినతిపత్రం అందించారు. కబ్జాదారులు పేదలు వేసుకున్న గుడిసె వాసులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు.

## లబ్దిదారుల ఇళ్ళ స్దలాలను పరిశీలించిన ట్రైనీ కలక్టర్




*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం మూటాపురం, సదాశివపురం గ్రామాలలో పంపిణీ చేసిన ఇళ్ళ స్దలాలను మంగళవారం ట్రైనీ కలక్టర్ రాధికగుప్తా పరిశీలించారు. లబ్దిదారుల ఇళ్ళకు ఆమె వెళ్ళి వారి ఆర్దిక స్దితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఆర్‌ై మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టికి గట్టిగా స్వాగతం పలకాలి

*ఖమ్మం (రూరల్), జూన్ 27, ప్రభాతవార్త :*



సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలకాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సూర్యాపేట జిల్లా నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుదశారం పాలేరు నియోజకవర్గంలోకి అడుగు పెట్టనుందన్నారు. 4మండలాల్లోని కాంగ్రెరస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి



*మిర్యాలగూడ క్రైం, జూన్ 27 ప్రభాతవార్త*

పూటకో పార్టీ రోజుకో పార్టీ మారే నాయకులు తయారయ్యారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి సొంత స్వలాభం, స్వార్థం కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అరోపించారు. మంగళవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ గందరగోళం నెలకొందని, ప్రజలు అయోమయంలో ఉన్నారని చెప్పారు. పార్టీల నాయకుల తీరు అసహించుకునేరీతిలో ఉందని విమర్శించారు. సొత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారు తప్ప ప్రజా ప్రయోజనాలు లేవని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని చెప్పారు. అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకునేందుకు అవినీతి అక్రమాలకు పాల్పడినందుకు రాజకీయ పార్టీల నాయకుడు వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకులు కరువైయ్యారని, విధానాలపై మాట్లాడేది కేవలం వామపక్షాలేనన్నారు. వామపక్షాల ప్రతినిధులు చట్టసభలో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలు ఈ విషయాలను గుర్తుంచుకొని ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎంచుకోవాలని, విధానాలపై పనిచేసే వారిని చట్ట సభలకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, రాంమూర్తి, ఆండు, రామచంద్రు, కోటిరెడ్డి, రామారావు, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రం అందజేత

*మిర్యాలగూడ రూరల్, జూన్ 27 ప్రభాతవార్త*



అర్థిక అక్షరాస్యత అనే అంశంపై రిజ్వర్ బ్యాంక్ అఫ్ ఇండియా మిర్యాలగూడ మండలకేంద్రంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్షర, ఎస్‌కె ట్రైసన్ ప్రథమబహుమతి సాధించారు. ప్రథమ బహుమతి రూ.5వేలు నగదు, ప్రశంసాపత్రాన్ని నల్లగొండ జిల్లా నాబార్డ్ అధికారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, కోల శ్రీనివాస్, బకాల్‌వాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రహీం, గోపారపు రాజు పాల్గొన్నారు.




## తెలుగుదేశం అవకాశం ఇస్తే పాలేరు నుంచి పోటీ చేస్తా:నూక

*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని టిటిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు వెల్లడించారు. ఈ మేరకు టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను మంగళవారం హైదరాబాద్ లోని ఎన్‌టిఆర్ భవన్ నందు టిటిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పలువురు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కల్సి వెళ్ళి వినతిపత్రంతో పాటు తన బయోడాటను సమర్పించారు. ఖమ్మం జిల్లా నేలకొండపలి ్ల మండలంలోని భైరవునిపల్లి గ్రామంకు చెందిన నూక హనుమంతరావు 1982 తెలుగుదేశం ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నందు గ్రామ, మండల, జిల్లా స్దాయిలో పలు పార్టీ పదవులను ఆయన అత్యంత సమర్దవంతంగా నిర్వహించారు. సౌమ్యుడు, మంచివాడుగా పేరొందిన నూక హనుమంతరావు యాదవ సామాజిక వర్గంకు చెందినవారు. పాలేరు అసెంబ్లీ స్దానం నుంచి పోటీ చేయాలని తనకు ఆసక్తిగా ఉందని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆధేశించి ఒక్క అవకాశం స్దానికుడినైన తనకు కల్పించి పార్టీ బిఫామ్ ఇచ్చినట్లయితలే పాలేరు అసెంబ్లీ స్దానం నుంచి పోటీకి సిద్దంగా ఉన్నట్లు ఆయన స్దానిక 'ప్రభాతవార్త'కు తెలిపారు. టిటిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావుకు మద్దతుగాహైదరాబాద్ వెళ్ళి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను కల్సిన వారిలో నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కే.నాగుల్‌మీర, వీసం శ్రీనివాసరావు, ఏ.వీరబాబు, ఏ.నాగరాజు తదితరులు ఉన్నారు.

## కాంగ్రేస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం సిద్దిస్తుంది



*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఇందిరమ్మ రాజ్యం సిద్దిస్తుందని కాంగ్రేస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్ వెల్లడించారు. పీపుల్‌మార్చ్ పాదయాత్ర చేస్తూ ఈ నెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలోకి అడుగుపెడుతున్న సిఎల్సీనేత మల్లు భట్టివిక్రమార్కకు ఘనస్వాగతం పలకాలని పిలుపు నిచ్చారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. గురువారం జిల్లా సరిహద్దులలోని కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి సాయంత్రం నాలుగు గంటలకు భట్టి విక్రమార్క వస్తారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో తరలి వెళ్ళి ఘనంగా స్వాగతం పలకాలనికోరారు. జూలై 2వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే పీపుల్స్‌మార్చ్ ముగింపు బహిరంగసభను విజయవంతం చేయాలని, ఈ బహిరంగసభకు ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధీ, ఇతర ముఖ్యనాయకులు హజరౌతారని ఆయన చెప్పారు. ఈ బహిరంగసభకు కాంగ్రేస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, భూక్య చిన్ననాయక్, అంజయ్య, పగిడికత్తుల సుదర్శన్, యువజన కాంగ్రేస్ నాయకులు పగిడిమర్రి అజయ్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, మార్తి కోటి, భద్రయ్య, రాంబాబు, పెద్దపాక ముత్తయ్య, వంగూరి బాలాజీ, ధరావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్షల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 27 - ప్రభాతవార్త:**

జూలై 1వ తేదీన నిర్వహించనున్న గ్రూప్4 పరీక్షలు నిర్వహణకు విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో గ్రూప్ 4 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూలై 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్2 పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష



నిర్వహణకు ఏర్పాటు చేసిన 77 కేంద్రాల్లో దాదాపు 27 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్సు సెంటర్లను మూసివేయాలన్నారు పరీక్షల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దని, రైటింగ్ ప్యాడ్స్ అనుమతించరాదని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టిక్కెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని చెప్పారు. అదే విధంగా పరీక్ష పూర్తి అయిన తర్వాత నామినల్ రోస్‌లో ఎడమ చేతి వేలిముద్ర తప్పకుండా వేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల్లో అవార్డులు అందుకోవడం పట్ల హర్షం

**-కార్పొరేటర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన నగర మేయర్ నీరజ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు కార్పొరేటర్లతో రివ్యూ మీటింగ్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర అవత రణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా రెండు అవా ర్డులను ఖమ్మం కార్పొరేషన్ అందు కోవడం అందుకు కారణమైన మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఎంతగానో ఉందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేట ర్లకు, అధికారులకు ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం డివిజన్ వారీగా డివిజన్‌లో సమస్యలను అడిగి తెలు సుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు తాగునీరు, శానిటేషన్, వీధి దీపాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిది లో నగర ప్రజలకు మెరుగైన సేవలం దిం చేందుకు కృషి చేస్తామని మేయర్ అన్నారు. కార్యక్ర మంలో సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, కార్పొరేటర్లు, ఈఈ కృష్ణలాల్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.




# నాసిరకం పనులు



**-నిర్మాణ దశలోనే కూలుతున్న కల్వర్టులు**
**-నీరుగారుతున్న ఎమ్మెల్యే ఆశయం**
**-కొరవడిన అధికారుల పర్యవేక్షణ**
**-పనుల నాణ్యతపై ప్రశ్నిస్తే సంబంధిత అధికారి నుండి బెదిరింపులు**

**కరకగూడెం,ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి పంచాయితీ అభివృద్ధి పనులలో భాగంగా ఎమ్మెల్యే నిధుల నుండి మురికి కాలువ నిర్మాణానికి రూ.50లక్షల నిధులను కేటాయించడం జరిగింది. అట్టి నిధులతో తలపెట్టిన నిర్మాణ పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయని, సాక్షాత్తు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆశయాలకు తూట్లు పొడుతూ సంబంధిత గుత్తేదారు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని పంచాయతీ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే ... తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కొరకు అనేక నిధులను కేటాయిస్తుంది. ప్రభుత్వ విఫ్ స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు తన నియోజకవర్గంలో గ్రామగ్రామాన మౌళిక వసతులు కల్పించడం కొరకు ప్రత్యేక నిధులను తీసుకువచ్చి ఆదర్శ నియోజకవర్గంలో తీర్చిదిద్దుతున్నారు.ఇందులో భాగంగా బట్టుపల్లి పంచాయతీ ప్రజలు అడిగిందే తరువుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని వెంటనే మెరుగు



పరుచుకోవడం కోసం నిధులు కేటాయిస్తున్నారని రూ.50లక్షల నిధులను కేటాయించారు. అట్టి నిధులతో మురికి కాలువ కాల్వర్ట్ నిర్మాణాన్ని చేపట్టిన గుత్తేదారు ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేని ఇసుక, కంకర లో క్వాలిటీ ఇనుముతో పాటు పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మాణాలు చేయడం వలన ఒక పక్క నుండి నిర్మించుకుంటూ వెళ్తుంటే మరో పక్క నుండి కల్వర్టులు కూలుపోతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. పనుల నాణ్యతను పరిశీలించాల్సిన సంబంధిత ఏఈ కానీ, డీఈ కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇట్టి నాణ్యత లోపంతో కూడుకున్న పనులపై ఎమ్మెల్యే రేగా కాంతారావు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మురికి కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలపై వస్తున్న ఆరోపణల గురించి స్థానిక ఏఈని ప్రభాతవార్త వివరణ కోరగా ... నాణ్యత కూడిన పనులపైన సంబందిత అధికారి ఏఏ రాంబాబు స్పందిస్తూ పనులన్న తరువాత లోపాలు జరగకుండా ఉంటాయా ..? లోపాలు ఉంటే సరిచేస్తాం .. నాకు వంద పనులుంటాయి. మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకేంటి .. అసలు నువ్వెవరూ .. నన్ను వివరణ అడగడానికి ప్రశ్నించడానికి మీకేం ఏం హక్కు ఉందని తీవ్ర పరుషజాలంతో ఆగ్రహావేశం వ్యక్తం చేశారు.




## పకడ్బందీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:**

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదయ్యే విధంగా రూపొందించిన జాబితా ఏమైనా సవరణలో ఉంటే సరిచూసుకోవాలని పకడ్బందీగాఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ డీటీలతో ఓటరు జాబితా సవరణలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒకటి జనవరి, ఒకటి ఏప్రిల్, ఒకటి జూలై, 1 అక్టోబర్ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ గ్రామాల వారీగా వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి ప్రతీ ఒక్కరీనీ ఓటు హక్కు కల్పించే విధంగా జాబితాలో వారి పేర్లు నిర్ణీత ఫారటంలో నమోదు చేయాలని అన్నారు. ఇంటింటి సర్వేలో ఒక ఇంటిలో ఆరు ఓట్లు కంటే ఎక్కువ ఉంటే నిర్ణీత ఫారంలో అధనంగా ఉన్న ఓట్లను నమోదు చేయాలని, ఇది వరకు ఉన్న ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి ఓట్లు ఏమైనా ఉంటే సంబంధిత కుటుంబ సభ్యులను సంప్రదించి డెట్ సర్టిఫికెట్ ఆధారంగా వారి పేర్లు తొలగించాలని, అలాగే బూఉల వారీగా ఓటర్లు గనుక మార్పు జరిగితే నిర్ణీత ఫారంలో వారి పేర్లు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, చీఫ్ ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, ఆర్డీవోలు, మున్సిల్ కమీషనర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ డీటీలు పాల్గొన్నారు.

## గిరిజన, గురుకుల పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసరాలు సరఫరా చేయాలి

**-ఏపీవో, ఇంచార్జ్ డీడీ ఆర్‌సీవో, డిడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



మల్టీ జోన్‌లోని ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ, గురుకుల పాఠశాలలకు సరఫరా అయ్యే నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు నాణ్యమైన వాటిని సరఫరా చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్సీఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో జీసీసీ ద్వారా సరఫరా చేసే నిత్యవసర వస్తువుల టెండర్ ప్రక్రియను టెండర్ధారుల సమక్షంలో ఆహార పదార్థాల వారీగా పరిశీలించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమైనందున గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికరమైన ఆహారం ప్రతి రోజు మెనూ ప్రకారం అందించి వారు ఆరోగ్యపరంగా దృఢంగా ఉండటానికి, జిల్లాలోని నిష్ణాతులైన టెండర్ దారులను పిలిపించి మన్నికైన వస్తువులను ఎంపిక చేయడం జరిగిందని, బియ్యం, పప్పు, నూనె, కారం, పసుపు, ఉప్పు చాలా దినుసులు నుంచి మొదలుకొని కాస్మోటిక్ సామాన్ల వరకు టెండర్ దారులు శాంపిల్ చూపిన విధంగా మన్నికైన వస్తువులను మూడు నెలల పాటు ఆయా పాఠశాలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. సంబంధిత ఏటీడీఓలు వారి పరిధిలోని పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లను సంప్రదించి జీసీసీ ద్వారా సరఫరా అయ్యే నిత్యవసర వస్తువులు బియ్యం నుంచి మొదలుకొని ఇతర ఆహార పదార్థాలు నాణ్యతతో కూడుకున్నవి సరఫరా అవుతున్నవి లేనిది చూడాలలని, టెండర్ దారులు ఎవరైతే శాంపిల్ ప్రకారం చూపిన వస్తువు సరఫరా చేయకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని, నాసిరకమైన వస్తువులను మాత్రం పాఠశాల వార్డెన్లు తీసుకోకూడదని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వారి యొక్క ఆరోగ్య పరంగా కూడా చూడవలసిన బాధ్యత మనపైన ఉందని, అందుకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను మాత్రమే తీసుకొని పిల్లలకు మంచి పౌష్టికరమైన ఆహారం అందించే విధంగా అందరం కలిసికట్టుగా ఉండి పని చేయాలని అన్నారు. టెండర్ దారులు మీరు సరఫరా చేసిన వుస్తువులు నాసిరకమని మా దృష్టికి వస్తే శాఖ పరమైన చర్యలతోపాటు మీ యొక్క టెండర్ను రద్దు పరచడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం జిసిసి విజయ్‌కుమార్, భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్, రామవరం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గామయ్య, జిసిసి మేనేజర్లు ఇల్లందు విజయకుమార్, దమ్మపేట నరసింహారావు, పాల్వంచం లక్ష్మీ, భద్రాచలం దావీద్, సిబ్బంది సుగుణ, వీరభద్ర స్వామి, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.